# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

శుక్రవారం

28.11.2025


## ఎస్సార్ డిజి ప్రిన్సిపల్ డాక్టర్ జాని కి నంది అవార్డు రావడం అభినందనీయం : స్టేట్ కోఆర్డినేటర్ లక్ష్మీప్రసన్న

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ నవంబర్ 27**

నిస్వార్థపరుడు, నిరాడంబరుడు, ని గర్వి, ఉన్నత విద్యావంతుడు, పేద విద్యార్థుల ఆశాజ్యోతి, సార్ అంటే నేనున్నా అనే వ్యక్తి,ఎస్సార్ డీజి మిర్యాలగూడ ప్రిన్సిపాల్ డాక్టర్ గజకంటి జాని కి రిషిక ఫౌండేషన్ నంది అవార్డు ను అందుకున్న సందర్భంగా ఎస్ఆర్డి జి స్కూల్ స్టేట్ కోఆర్డినేటర్ లక్ష్మీ ప్రసన్న అభినందనలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. ఇలాంటి అవార్డులో మరెన్నో రావాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సార్ డీజే జోనల్ ఇన్చార్జి స్నేహలత, మిర్యాలగూడ ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




## ఐ ఎన్ టి యు సి జిల్లా సెక్రెటరీ నిరంజన్ అలీ కి సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

ఐ ఎన్ టి యు సి 327 జిల్లా సెక్రెటరీగా నియమితులైన దేవరకొండ పట్టణానికి చెందిన లైన్ ఇన్స్పెక్టర్ నిరంజన్ అలీని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ కార్మికుల కోసం నిరంతరం కష్టపడతానని వారి కష్టసుఖాలను చూసుకుంటానని వారికి కావలసిన సదుపాయాలన్నీ ఏర్పాటు చేస్తానని వారు తెలియజేసినారు .ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తయ్య రాజేశ్వరరావు రమణారెడ్డి ముత్యాలు ఎల్లయ్య చారి వెంకటేశు ఈ కార్యక్రమంలో 327 కి సంబంధించిన సభ్యులందరూ పాల్గొనడం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.



## ఎన్నికల వేళ సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా

### గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిద్ధం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి: ఎస్పీ మహేష్ బి.గీతే..జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో పంచాయితి ఎన్నికలకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించి, ఎన్నికలను శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహిద్దామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.ఈసంధర్భంగా ఎస్పి మహేష్ బి గీతే మాట్లాడుతూ...జిల్లాలో గ్రామపంచాయితి ఎన్నికలు మూడు విడుతాలలో జరిగే ఎన్నికలు పూర్తి స్థాయి పటిష్ట భద్రత ఏర్పాట్లతో ప్రశాంత వాతవరణంలో నిర్వహిద్దామని ఎన్నికల నిర్వహణలో ఇప్పటికే అనుభవం ఉన్న అధికారులు,సిబ్బంది నూతనంగా డిప్లాయ్ అయిన సిబ్బందికి మార్గదర్శనం చేస్తూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎన్నికల నియమావళికి విరుద్దంగా వ్యవహరించే వారిపట్ల కటినంగా వ్యవహరిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తూ అక్రమ మద్యం,నగదు, ఉచితల పంపిణీపై నిఘా ఉంచుతూ,ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు,డైనమిక్ చెక్ పోస్ట్ లో ఉంటావు అన్నారు సోషల్ మీడియాపై నిఘా మరింత కఠినతరం.. గ్రామ పంచాయితి ఎన్నికల సందర్బంగా జిల్లలో సోషల్ మీడియా పై నిఘా కటినతరం చేసి విద్వేషాలు రేచ్చగోట్టేల , ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు పోస్ట్ చేసిన,షేర్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్ లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ ఆదేశించారు.ఈ సమావేశంలో సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి, ఇన్స్పెక్టర్లు మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రవి, నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీలో చేరిన ముదేల్లి యువత

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఏల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలోఎల్లారెడ్డి అభివృద్ధి చేస్తున్న తీరుప్రజలకొరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఆకర్షితులైముధెల్లి గ్రామానికి చెందిన 15 మంది యువకులుబీజేపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.



## ప్రజల హృదయ స్పందన కాంగ్రెస్ - మంత్రి వివేక్ వెంకటస్వామి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి, జైపూర్ మండల కేంద్రంలో వేరువేరుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ అంటే పెద్ద కుటుంబం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు బేధాభిప్రాయాలు లేకుండా సమన్వయంతో కలిసి పని చేయాలని కోరారు. అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే ప్రాంతీయ అభివృద్ధి పనులు మరింత వేగంగా జరుగుతాయి అని తెలిపారు. అందుకోసం నాయకులు కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం శ్రమించాలని ఐక్యత చాటిచెప్పాలని అన్నారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అధికార అహంకారంతో అవినీతిలో మునిగిందని ఆ అవినీతిని గుర్తించిన ప్రజలు 2023లో కాంగ్రెస్ పార్టీకి అభయ హస్తం అందించి అధికారం కట్టబెట్టారని అన్నారు. ఇటీవల హైదరాబాద్ జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేల ఓట్ల మెజారిటీతో గెలవడం ప్రజల నమ్మకం అని అన్నారు. బి.ఆర్.ఎస్ పాలనలో రాష్ట్రం తీవ్ర అప్పుల భారంలో కూరుకుపోయిందని నిరుద్యోగం, పేదరికం, అక్రమ కేసులు, అరెస్టులతో చక్రవర్తి పాలన సాగించారని అన్నారు. బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోషల్ మీడియా ప్రచారాలు సర్వేల కోసం ఇరువై వేల కోట్లు ప్రజాధనం ఖర్చు చేశారని ఆరోపించారు. 2023లో ప్రజలు బి.ఆర్.ఎస్. పార్టీకి బుద్ధి చెప్పడం జరిగిందని ప్రజల హృదయ స్పందన కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ లతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గూడు నీడ లేని పేదల కోసం పేదరికం నిర్మూలన కోసం ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులకు అందజేస్తుందని అన్నారు. పది సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్రూం, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయారు అని పేదరికాన్ని పెంచి పోషించారని అన్నారు. ప్రజా ప్రభుత్వం వస్తే వెంటనే పేదలకు న్యాయం జరుగుతుందని ప్రజలు తమకు అధికారం ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజలకు దొడ్డు బియ్యాన్ని ఆపి సన్న బియ్యం అందిస్తున్నాం అని గత ప్రభుత్వం పేదవారికి కడుపు నిండా తిండి పెట్టలేకపోయిందని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు అఖండ విజయం ఖాయమని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి ఇంకా వేగంగా జరుగుతుందని తెలిపారు. అనంతరం డీ.సీ సీ అధ్యక్షుడిగా నియమితులైన రఘునాథ రెడ్డిని మంత్రి వివేక్ వెంకటస్వామి ఘనంగా సన్మానించారు. నాయకత్వ మార్పుతో జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వస్తుందని నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు.



## ప్రజల భాగస్వామ్యంతోనే బాల్య వివాహాల నిర్మూలన సిడబ్ల్యూసీ చైర్పర్సన్ భారతరాణి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 27:**

ప్రజల భాగస్వామ్యంతో బాల్య వివాహాల నిర్మూలన సాధ్యమవుతోందని, ఖమ్మం జిల్లాలో నేటి నుండి ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా చూద్దామని జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ గుంటుపల్లి భారతరాణి పిలుపునిచ్చారు. నవంబర్ 27 జాతీయ బాల్య వివాహ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని స్థానిక గాంధీ చౌక్ నందు బాలికల జూనియర్ కళాశాలలో గురువారం వందరోజుల బాల్య వివాహ నిరోధక కార్యాచరణ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ... బాల్య వివాహాల నిర్మూలన అనేది ప్రజల భాగస్వామ్యంతో కూడుకున్న అంశమని ప్రజలు, యువత, కౌమార బాలబాలికలు, అధికారులు ఇలా అందరి సమన్వయం, సమిష్టి కృషితో ప్రయత్నం చేస్తే 2030 లోపే బాల్య వివాహాలను మనం ఖమ్మం జిల్లాలో సమూలంగా నిర్మూలించవచ్చని పునరుద్ఘాటించారు. బాలికలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాతనే వివాహం గురించి ఆలోచించాలని బాలలకు సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ.. బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని, భేటీ పడావో బేటి బచావో కార్యక్రమం ద్వారా ఆడపిల్లల యొక్క విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల పట్ల నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాల్య వివాహాలు ఎవరైనా చేసినా, ప్రోత్సాహించినా చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బాలల సమస్యల పరిష్కారానికి 'చైల్డ్ హెల్ప్ లైన్ 1098' కి ఫోన్ చేసి తెలపాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ మాట్లాడుతూ.. ఆడపిల్లలు కౌమార దశలో వచ్చి మార్పుల పట్ల ఆందోళన పడకుండా అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాలలో నివృత్తి చేసుకోవాలని రక్తహీనత రాకుండా పౌష్టికాహారం తీసుకుంటూ చక్కని ఆరోగ్యంతో చదివి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తేవాలని తెలిపారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవి బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలలో చదివే బాల బాలికలకు మత్తు పదార్థాలు, సామాజిక మాధ్యమాలు, చరవాణి వినియోగం పట్ల ప్రతి వారాంతంలో విషయాన్ని నిపుణులచే కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారిని సరైన మార్గంలో ఉండేలా చూస్తున్నామని తెలిపారు. యువత భవిష్యత్తు పట్ల సరైన అవగాహనతోటి చదువుకోవాలని, చెడు వ్యసనాలకు బానిసైతే జీవితం దుర్భరం అవుతుందని అన్నారు. ఎయిడ్ సంస్థ డైరెక్టర్ వాణి హరి ప్రసాద్ రావు మాట్లాడుతూ.. తమ సంస్థ ద్వారా జిల్లాలో గత మూడేళ్లుగా బాల్యవివాహాల నిర్మూలన బాలలపై లైంగిక దాడి, బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణాలపై నిరంతరం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలకు పిల్లలకు అందరికీ అవగాహన కల్పిస్తూ 2030 లోపే బాల్యవివాహ రహిత జిల్లాగా ఖమ్మంను ప్రకటించడానికి ప్రయత్నిస్తున్నా మని తెలిపారు. అందుకు సహకరిస్తున్న జిల్లా స్థాయి అధికారులందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున డాక్టర్ డాక్టర్ బిందు శ్రీ హాజరై మాట్లాడుతూ.. చిన్న వయసులో బాల్యవివాహాలను చేయడం వలన బాలికలకు వచ్చే అనారోగ్య సమస్యలు, మానసిక, శారీరక ఇబ్బందులు, మాతా శిశు మరణాలు, రక్తహీనత, సుఖ వ్యాధుల సంక్రమణం తదితర అంశాలపై వివరిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి బాలికలు తీసుకోవలసినటువంటి తగు జాగ్రత్తలపై సూచనలు చేశారు. అనంతరం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవి బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో విజేతలైన వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు బహుమతుల ప్రధానం, మెమొంటోలు సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే శిశు సంక్షేమ శాఖ ఉమెన్ హబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రంగవల్లుల పోటీలలో విజేతలకు మెమొంటోలు సర్టిఫికెట్లను అతిథులు అందరి చేతుల మీదుగా అందించడం జరిగింది. అనంతరం బాల్యవివాహాలను జరుపబోము, ప్రోత్సహించబోము అని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం నందు ఎయిడ్ సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ కె. శ్రీనివాస్, డైరెక్టర్ పోపూరి వాణి, హరి ప్రసాద్ రావు, షీ టీం ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ సెల్ బాధ్యులు ప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, ఆరోగ్యశాఖ బాధ్యులు డాక్టర్ బిందుశ్రీ, శారద దుర్గ సుబ్రమణ్యం, వుమన్ హబ్ బాధ్యులు సమీరీన్, నరేష్, భాస్కర్ రాందాస్, రవీందర్, రవి చంద్ర, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## కేశవపూర్ క్లస్టర్లో జీపీ నామినేషన్లపై హై లెవెల్ సమీక్ష

### కమిషనర్ ధృఢ సంకల్పం

### ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

### సందర్శనలో సిపి సన్ ప్రీత్ సింగ్ ప్రత్యేక ఆకర్షణ

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 27:**

ఎల్కతుర్తి మండలం కేశవాపూర్ క్లస్టర్లో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రగతిని క్షుణ్ణంగా పరిశీలించేందుకు పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రత్యేకంగా సందర్శించారు నామినేషన్ కేంద్రాల వద్ద ప్రజా రద్దీ రాజకీయ నాయకుల హాజరు అభ్యర్థుల తాకిడి వంటి అంశాలు పెరుగుతున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను బలోపేతం చేయాలని ఆయన స్పష్టం చేశారు ఎన్నికల ప్రక్రియలో ఏ చిన్న ఉద్రిక్తతలకైనా అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పరిస్థితిని నిరంతరం మానిటర్ చేస్తూ ఉండాలని కమిషనర్ గారు అధికారులకు ఆదేశించారు ప్రతి నామినేషన్ కేంద్రంలో సీసీ కెమెరాలు అదనపు పోలీసు సిబ్బంది క్విక్ రెస్పాన్స్ టీములు సిద్ధంగా ఉండాలని సూచించారు సందర్శనలో కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కూడా పాల్గొనడం ప్రజలు స్థానిక నాయకుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది నామినేషన్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో భద్రత ప్రజా రద్దీ వ్యవస్థను ఆయన కూడా పరిశీలించారు ఈ కార్యక్రమంలో డీసీపీ దారా కవిత కాజీపేట ఏసీపీ పింగిలి ప్రసాంత్ రెడ్డి సీఐ పులి రమేష్ ఎల్కతుర్తి స్టేషన్ హౌస్ ఆఫీసర్ అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వ పోలీసు ఉన్నతాధికారులు సిబ్బంది బృందం పాల్గొన్నారు అధికారులు మొత్తం నామినేషన్ ప్రక్రియపై ప్రత్యక్ష సమీక్ష నిర్వహించారు క్లస్టర్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి రాజకీయ ఉద్రిక్తతలు గుంపుల మధ్య ఘర్షణలు చోటు చేసుకోకుండా సమగ్రంగా పహారా విస్తరించాలని కమిషనర్ ప్రత్యేక సూచనలు చేసినట్లు సమాచారం ప్రజాస్వామ్య పండుగను శాంతియుతంగా విజయవంతం చేయడం అందరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు





# పేద మధ్య తరగతి ప్రజలకు మేలు కోసమే బి కె ఆర్ ఫౌండేషన్

కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి

బి కె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 7వ ఉచిత వైద్య శిబిరం.

నీలగిరి వార్త ప్రతినిధి

(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని చర్చి గాగిలా పూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది కిషోర్ రెడ్డి గారు మాట్లాడుతూ .పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. బి కె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికవర్ వైద్య బృందం చే గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ చర్చ్ గాగిలాపూర్లో ఉచిత వైద్య శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో అనేకమంది పేద మధ్యతరగతి ప్రజలు వైద్య పరీక్షలు నిర్వహించి ...ఉచిత మందులను పంపిణీ చేశారు. పేద ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవల ఒదించే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నట్లు తెలిపారు. నేటి సమాజాని మెడికవర్ హాస్పిటల్ లాంటి సంస్థలు ఎంతో ఉపయోగకరమని సూచించారు. వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగు తుం దని, తద్వారా సకాలంలో చికిత్స పొం దవచ్చని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యక్తం చేశారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందు బాటులో ఉండేటట్లు తన వంతు కృషి చేస్తున్నానని తెలియజేశారు. అనంతరం ఉచిత వైద్య సేవలు అందించిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులకు బొంగునూరి కిషోర్ రెడ్డి గారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకర్ రెడ్డీ గారు , కావాలి గణేష్ గారు , ప్రేమ్ కుమార్ గారు, షఫీ గారు, రాము యాదవ్ గారు, గజా గారు, లింగం గౌడ్ గారు, ఎరువా ప్రదీప్ రెడ్డీ, సతీష్ రెడ్డీ, వినోద్ రెడ్డీ, సుధీర్ రెడ్డీ, నవీన్ రెడ్డీ, ప్రదీప్ రెడ్డీ, పులి రాజా కోటి, జోసెఫ్ రెడ్డీ, బాలరాజ్ రెడ్డి, అశోక్ రెడ్డీ, జైపాల్ రెడ్డి,కాలనీ వాసులు గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పోలో కంపెనీ తయారు చేస్తున్న నూతన ఉత్పత్తుల ప్రదర్శన

హైదరాబాద్‌లో ఆధునిక వ్యాక్సిన్ తయారీ యూనిట్‌ను

ఏర్పాటు చేయనున్న సంస్థ డైరెక్టర్ రంగారావు..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..

జంతు వ్యాక్సిన్ల తయారీలో ప్రముఖ సంస్థ వాక్సిండో హైదరాబాద్‌లో ఆధునిక వ్యాక్సిన్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ ఇండియా డైరెక్టర్ రంగారావు తెలిపారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జరుగుతున్న పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పోలో కంపెనీ తయారు చేస్తున్న నూతన ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచినట్లు వెల్లడించారు. 2030 నాటికి హైదరాబాద్‌ను పౌల్ట్రీ వ్యాక్సిన్ తయారీ ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ధ్యేయంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన చెప్పారు. ఇక్కడ తయారయ్యే వ్యాక్సిన్లను దేశంతో పాటు విదేశాలకు కూడా ఎగుమతి చేయాలన్న లక్ష్యాన్ని కంపెనీ పెట్టుకున్నట్టు వివరించారు. కోళ్లకు సోకే కొత్త వ్యాధులు, వాటి నివారణ కోసం ఆధునిక పరిశోధనలు నిర్వహించి మరిన్ని నూతన వ్యాక్సిన్లను అభివృద్ధి పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పోలో కంపెనీ చెయనున్నట్టు ఇండియా డైరెక్టర్ రంగారావు తెలిపారు.




# కుమ్మర శాలివాహన నూతన గ్రామ కమిటీ ఏకగ్రీవం ఎన్నిక

శాలివాహాన రంగాపూర్ గ్రామ సంఘం అధ్యక్షుడు.కె రాందాస్

నీలగిరి వార్త నవంబర్ 27 వనపర్తి జిల్లా ప్రతినిధి పెద్దిగారి రంజిత్ కుమార్

తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షుడు జయంతు రావు,ప్రధాన కార్యదర్శి దయానంద వారి పిలుపుమేరకు పెబ్బేరు మండలం రంగాపురం గ్రామం లో పెబ్బేరు మండల శాలివాహన సంఘం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రంగాపూర్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతన శాలివాహన సంగం. గౌరవ అధ్యక్షులు కె.బాలస్వామి, గ్రామ అధ్యక్షుడిగా కె.రాం దాస్, ఉపాధ్యక్షులుగా బుచ్చన్న, పెంటయ్య, శివుడు, ప్రధాన కార్యదర్శిగా కె.పరుశరాముడు, కార్యదర్శి శివాజీ ,ప్రకాష్, బాలకృష్ణ కోశాధికారిగా, రాముడు, సోషల్ మీడియా ఇన్చార్జి సురేష్,ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ కుమ్మర శాలివాహనులు తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడి ఉన్నారు. మన అందరం ఐకతగా ఉండి ఏకతాటిగా ముందుకు వచ్చి ప్రతి గ్రామాలలో సంఘాలు ఏర్పాటు చేసుకొని అందరం ఒక ఐక్యతగా ఉండి జిల్లాల్లో కమిటీలు వేసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి మన ఐక్యతను చాటుదామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల శాలివాహన కమిటీ గౌరవ సలహాదారులు సూర్యవంశం పరుశ రాముడు,మండల కమిటీ అధ్యక్షుడు, సూర్యవంశం,హర్షవర్ధన్. పెబ్బేరు టౌన్ కమిటీ అధ్యక్షుడు సూర్యవంశం, నాగన్న, మండల ప్రచార కార్యదర్శి సూర్యవంశం ధర్మతేజ. రాముడు,కుమ్మర సంఘం సభ్యులు పాల్గొన్నారు



# ఎస్ జి ఎఫ్ అండర్ 17 పోటీలకు ఎన్నికైన జ్యోతి విద్యాలయ హై స్కూల్ విద్యార్థి కి అభినందనలు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త:



ఈ నెల 25 నుండి 27 వరకు కరీంనగర్‌లో జరిగిన 69వ ఎస్ జి ఎఫ్ అండర్-17 బాలుర రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చినందుకు 9 వ తరగతి ఎఫ్ సెక్షన్ కు చెందిన చరణ్‌కు హృదయపూర్వక అభినందనలు. తెలుపుతున్నట్లు జ్యోతి విద్యాలయ హై స్కూల్ కరస్పాండెంట్, ఫాదర్ అంబ్రోస్ బెక్, ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి, టీచర్లు కోచ్ తెలిపారు. ఈ పోటీల్లో 10 జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొనడంతో మెదక్ జిల్లాకు 3వ స్థానం సాధించడం ప్రశంసనీయమైన విజయమని కొనియాడారు. అంకితభావం, క్రమశిక్షణ మరియు పోటీ స్ఫూర్తి అని ప్రాబబుల్స్ క్యాంప్‌కు అర్హత సాధించిన అవకాశాన్ని కల్పించాయనీ,.ఇది మా పాఠశాల , క్రీడా విభాగానికి గర్వకారణమన్నారు. జట్టు ఈ మైలురాయిని చేరుకోవడానికి సహాయపడిన అద్భుతమైన మార్గదర్శకత్వం, సాంకేతిక మద్దతు, ప్రేరణ కోసం మెదక్ జిల్లా కోచ్ వేణుగోపాల్ కు ప్రత్యేకప్రశంసలు అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

# గెలిచిన నాడే చెప్పాను...!

దేవరకొండ నియోజకవర్గ ముఖచిత్రం మార్చుతానని

ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నీలగిరి వార్త

నేరేడుగొమ్ము మండలంలోని ధర్మారేఖ్య తండాలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని, శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయానికి సందర్శించి, దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ధర్మారేఖ్య తండా , పేర్వాల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్న సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం విద్య, వైద్యం, రైతాంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, నా ఐదు సంవత్సరాల పదవీకాలంలో ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గంలో వాస్తవమైన,స్పష్టమైన మార్పు తీసుకురావడమే నా ప్రధాన లక్ష్యం. ప్రజల నమ్మకానికి న్యాయం చేస్తూ,ప్రతి గ్రామం అభివృద్ధి చెందే వరకు నా సేవ నిరంతరం కొనసాగుతుంది అని అన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాజ్యాంగ అమోద దినోత్సవ వేడుకలు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త:

గోపినగర్ జన చైతన్య ఎస్ సి , ఎస్ టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజ్యాంగ అమోద దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. కార్యక్రమంలో పాల్గొన హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ ప్రెసిడెంట్ బజారుఘాట్ రమేష్. రాజ్యాంగ అమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని గోపినగర్ జన చైతన్య ఎస్ సి, ఎస్ టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి సభ్యులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది సభ్యులు పాల్గొని తమ సామాజిక బాధ్యతను ప్రతిబింబించారు. రాజ్యాంగ దినోత్సవం ప్రాధాన్యాన్ని గుర్తుచేస్తూ నిర్వహించిన ఈ వేడుకలో పాల్గొన్న సభ్యులు, రాజ్యాంగం ప్రతిపాదించే సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి ముఖ్య మూల సూత్రాల విలువలను వివరించారు. సమాజంలో రాజ్యాంగ భావాలను విస్తృతంగా వ్యాప్తి చేయడం అత్యవసరమని వారు అభిప్రాయపడ్డారు. నిర్వాహకులు మాట్లాడుతూ, రాజ్యాంగ విలువల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, అలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజ మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడంలో శ్రమించిన సంఘ సభ్యులను నిర్వాహకులు అభినందించారు. ఈ వేడుక నిర్వహణలో కీలక పాత్ర పోషించిన రమేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, గోపినగర్ జన చైతన్య ఎస్ సి, ఎస్ టీ వెల్ఫేర్ అసోసియేషన్ భవిష్యత్తులో మరిన్ని సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపట్టే విధంగా కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి విజేతలుగా నిలిచిన విద్యార్థులు

నీలగిరి పడతావ్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి

జడ్పీహెచ్ఎస్ మన్నెగూడ పాఠశాల ప్రాంగణంలో... తెలంగాణ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఈ ఎల్ టి ఏ) వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన మండల స్థాయి ఇంగ్లీషు వక్తృత్వ , వ్యాసరచన పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చన్గోముల్ నుండి ఈ క్రింది విద్యార్థులు విజేతలుగా నిలిచారు..జూనియర్ విభాగంలో వక్తృత్వ పోటిలో ప్రథమ స్థానము. సిహెచ్.హశ్వంత్ రెడ్డి (8వ తరగతి ఇంగ్లీష్ మీడియం)సీనియర్ విభాగంలో వ్యాసరచన లో ద్వితీయ స్థానం ఏ.రుచిత్ర(9వ తరగతి)జూనియర్ విభాగంలో వ్యాసరచన లో ద్వితీయ విభాగంలో..థౌసిఫ్ అజ్మల్ (8వ తరగతి)ఈ విద్యార్థులను , గైడ్ టీచర్స్ షరీఫ్, కే .రాజు ను. ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది..




# పింఛన్ డబ్బులు లబ్ధిదారులకి సకాలంలో అందించాలి: మాజీ ఏంపిటిసి సైదులు

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్దిదారు అంధరికి సకాలంలో పెన్షన్లు అందచేయాలని మాజీ ఎంపీటీసీ సభ్యుడు బొడ్డుపల్లి సైదులు తెలిపారు. ఇటీవల దేవరరోని తండాకు చెందిన ఓ యువకుడు మండలంలోని గుమ్మడవెల్లి, దేవరోనితండాలో తపాల సిబ్బంది సక్రమంగా పెన్షన్లు పంపిణీ చేయడం లేదని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ క్రమంలో గురువారం గుమ్మడవెల్లి గ్రామంలో గ్రామ పెద్దలు తపాల సిబ్బంది జహంగీర్ తో పాటు సుమారు వంద మంది పెన్షన్దారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామపెద్దలు మాట్లాడుతూ ప్రతి నెల ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా చూడాలని తపాల సిబ్బందికి తెలిపారు. అదేవిధంగా గ్రామంలో కొంతమంది పెన్షన్ లబ్ధిదారులను పెన్షన్ ప్రతినెల చెల్లిస్తున్నారా అని అడగగా సక్రమంగానే చెల్లిస్తున్నారని లబ్ధిదారులు పేర్కొన్నారు. సమావేశంలో మాజీ సర్పంచి బోడ యాదయ్యయాదవ్, బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, మైబు, ఆదిరాల ముత్తిలింగం తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణహితంగా క్రంచీ కప్స్ తయారీ

యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని కొత్త మార్కెట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ ఆర్ బిస్కట్ ఎడిబుల్ టీ కప్పుల తయారీ పరిశ్రమ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ రహిత సమాజం ఏర్పాటుకు వారి వంతు ప్రయత్నంగా 'టీ తాగండి - కప్పు తినండి' కాన్సెప్ట్‌తో క్రంచీకప్స్ యూనిట్ ను నెలకొల్పిన ఎండి ఫజిల్ ను అభినందించారు. యువత ప్రైవేట్ రంగాల్లో అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. కాస్త చదువు, ఇంకాస్త సృజనాత్మకత తోడైతే ఎలాంటి విజయాలైనా సాధించవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ఫజియుద్దిన్, యుడిసి కాశిం, యూనిట్ నిర్వాహకులు ఫజిల్ పాల్గొన్నారు.



# పోగొట్టుకున్న ఫోన్ ను అందించిన ఆర్టీసీ ఉద్యోగులు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఆర్టీసీ డిపో ఉద్యోగులు తమ విధుల పట్ల నిజాయితీ చాటుకున్నారు. దేవరకొండ నుంచి బయలుదేరిన హైదరాబాద్ బస్సులో ఓ మహిళా ప్రయాణికురాలు రూ. 1,10,000 విలువైన ఐఫోన్ ను బస్సులో మర్చిపోయి కర్మన్ ఘట్ లో దిగిపోయింది. కండక్టర్ వనం యాదగిరి, డ్రైవర్ మహమూద్ అలీ గమనించి భద్రపరిచి డిపో అధికారులకు తెలియజేశారు. విచారణ జరిపి హైదరాబాద్ ఎంజీబీఎస్ బస్ స్టేషన్ లో బాధిత మహిళకు ఫోన్ ను అందజేశారు. డిపో ఇంచార్జ్ మేనేజర్ పడాల సైదులు విధుల పట్ల నిజాయితీ చాటినందుకు అభినందనలు తెలిపారు.



# వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ప్రారంభం

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జనరల్ అబ్జర్వర్ షేక్ ఆష్మిన్ బాషా గార్ల తో కలసి ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. హెల్ప్ లైన్ సెంటర్ ను పరిశీలించారు. జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ టివి లో వివిధ ఛానల్స్ తో పాటు లోకల్ ఛానల్స్ నుపర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ మనోహర రాజు, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డీపీఆర్ ఓ చెన్నమ్మ,, ఉద్యాన వన శాఖ అధికారి సత్తర్, ఇ డి ఎస్సి కార్పొరేషన్ బాబు మోసెస్ , జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ 23 వ డివిజన్ లో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది గురువాతున్న కాలనీ వాసులు గత నెల లినియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి సదరు కమీషనర్ తో మాట్లాడి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి సీసీ రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభమించిన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు కడియాల ఇందిరాగారు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండలపు రమేష్ , గోలి శ్రీనివాస్ , గోలి విజయ లక్ష్మి, నవ్య గారు, రాణి, అనుపమ, జ్యోతి, సతీష్ మరియు మహిళ కార్యకర్తలు , నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మియాపూర్ లో నూతన గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న ప్రముఖులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**



గురువారం రోజున మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు శ్రీనివాస్ ముదిరాజ్ నూతన గృహ ప్రవేశ వేడుకల కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , బండారు మహేందర్ ముదిరాజ్, తాండ్ర రాంచందర్ గౌడ్ , దోర్నాల రవికుమార్ గౌడ్ లతో కలిసి బండారు శ్రీనివాస్ ముదిరాజ్ మియాపూర్ గ్రామంలో నిర్మించిన నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. బండారు శ్రీనివాస్ ముదిరాజ్ దంపతుల కి ఈ సందర్భంగా వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అభివృద్ధి, శాంతి,సమృద్ధిని సూచించే చెట్టు మొక్కను బహూకరించారు. ఈ కార్యక్రమంలో వంశీ, రత్నాచారి, సతీష్, కామినేని శ్రీనివాస్, ప్రముఖ సంఘ సేవకులు బిల్డర్ శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములలో యదేచ్ఛగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను ఆపండి

## శేరిలింగంపల్లి తహసీల్దార్ కి లిఖిత పూర్వక పిర్యాదు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**



ఖానామేట్ సర్వేనెంబర్ 41/ 12 41/13. ప్లాట్ నెంబర్ 7. 8.9 సుమారు 600 గజాల ప్రభుత్వ అసైన్డ్ ల్యాండ్. లో అక్రమంగా మూడు ఫ్లోర్లు స్లాబ్లు వేసి నిర్మిస్తున్నారు. ప్రభుత్వ భూమిలో. యదేచ్ఛగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు బిల్డర్స్ కబ్జాలు చేసి బహుళ అంతస్తులు నిర్మిస్తుంటే అటువైపు కన్నెత్తి కూడా చూడని అధికారులు. ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్నటువంటి నిర్మాణాలను ఆపి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని.. ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని శేరిలింగంపల్లి తహసిల్దార్ కి గురువారం రోజు స్థానికులు సయ్యద్ కరీం బృందం తదితరులు లిఖిత పూర్వక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తక్షణమే పనులను ఆపకపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఆందోళన కార్యక్రమం చేపడతాం అని స్థానికులు ఈ సందర్భంగా తెలియజేశారు.

# చెన్గోముల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన

## జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా, చెన్గోముల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా, ఎస్పీ ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణను, సిబ్బంది విధుల నిర్వహణను, రికార్డుల నిర్వహణను, అలాగే పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్, లాకప్ గదుల వంటి వివిధ విభాగాలను పరిశీలించారు. స్టేషన్ చరిత్ర, పరిధికి సంబంధించిన వివరాలను, గతంలో మరియు ఇప్పటి వరకు నమోదైన మొత్తం కేసుల సంఖ్యను, ప్రస్తుతం విచారణలో ఉన్న పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి గురించి స్టేషన్ అధికారిని అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ. పోలీస్ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉండాలని, వారితో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. ఫిర్యాదు దారులతో సానుభూతితో వ్యవహరించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కేసుల విచారణలో నాణ్యత పాటించి, నిందితులకు శిక్ష పడే విధంగా చూడాలని ఆదేశించారు. ముఖ్యంగా పోక్సో , ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, మహిళలు బాలికలకు సంబంధించిన కేసులు, ఇతర గ్రేవ్ కేసులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటిని వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. ఆస్తి సంబంధిత నేరాలైన దొంగతనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు



చేయాలని శ్రీమతి స్నేహ మెహ్రా స్పష్టం చేశారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికలకు సంబంధించిన ముందస్తు సమాచారం సేకరించి పెట్టుకోవాలని తెలిపారు. సిబ్బంది తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, విధుల్లో క్రమశిక్షణతో పాటు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్గోముల్ ఎస్.ఐ. భరత్ కుమార్ రెడ్డి స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సూరారం రహదారి పై ప్రయాణం అంటే సుక్కలే

## వాహనదారుల ట్రా'ఫికర్'
## ఇరుకు రోడ్డు.. ఆపై నాలా నిర్మాణం కావడంతో పెరిగిన వాహనాల రద్దీ
## నరకయాతన పడుతున్నా పట్టించుకోని అధికారులు
## తక్షణమే రోడ్డు వెడల్పు చేయాలని స్థానికుల డిమాండ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని సూరారం రహదారి పై ప్రయాణం అంటే పగలు రాత్రి అని తేడా లేకుండా ఈ రోడ్డు పై ప్రయాణం చేసేవారికి చుక్కలు చూడాల్సిందే.....ఇరుకైన రోడ్డుపై వాహన దారులు అనునిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా రద్దీ వేళల్లో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. కనీసం పాదాచారులు సైతం నడవలేని దుస్థితి నెలకొన్నది. ఇందుకు సంబంధించి వివరా ల్లోకి వెళితే. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని సూరారం మెయిన్ రోడ్డు పై ఉదయం, సాయంత్రం, రాత్రి, అనే తేడా లేకుండా నిత్యం ట్రాఫిక్ జాం తో ప్రజలు వాహన దారులు ప్రజలు అందరు ఇబ్బందులు పడుతున్నారు. ఒకపక్క నాలా నిర్మాణం ఒక అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు అన్న చందంగా తయారయ్యింది. ఒకవైపు హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారి నియోజకవర్గం లో ప్రధాన రహదారిఇది మరొక వైపు పాలు అమ్మిన పూలు అమ్మిన గొప్పోన్ని అయిన అని చెప్పే మాజీ మంత్రి మల్లారెడ్డి సొంత దవాఖాన ముందే ఉండే రహదారి ఇది. ఎల్లవేళలా ట్రాఫిక్ జాం తో ఉండే ఈ సూరారం మెయిన్ రోడ్డు కు ట్రాఫిక్ జాం సమస్యకు పరిష్కారం మాత్రం చూపించలేకపోతున్నారు. నిత్యం ప్రైవేటు కంపెనీలకు చెందిన వాహనాలు మాజీ మంత్రి మల్లారెడ్డి కి చెందిన ప్రైవేట్ కాలేజీ కి చెందిన బస్సులు తో పాటు ఇతర ప్రైవేటు కళాశాలల బస్సులు ఇతర వాహనాలతో ఉదయం, సాయంత్రం ఎప్పుడు రద్దీగా ఉంటుంది ఈ రోడ్డు. కట్ట మైసమ్మ దేవాలయం నుండి సూరారం సిగ్నల్ దాటాలంటే కనీసం గంట అయిన పట్టాలాసిందే. 10 నిమిషాలు పట్టే దూరంకు గంటల సమయం పడుతుంది. దీనికి



తోడు వందల సంఖ్యలో ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు ఇదే రూట్లో ప్రయాణి స్తుండటంతో వాహనదారులు తీవ్రఇ బ్బందులు పడుతు న్నారు. ప్రధా నంగా ఉదయం, సాయంత్రంపాదచారులు సైతం కాలుకదపలేని దుస్థితి నెలకొందని పలువురు వాపోతున్నారు. వారాంతపు సం తతో సమస్య తీవ్రం మరోవైపు రోడ్డంతా గుంతలమయంగా మారగా కనీసం ప్యాచ్ వర్క్ పనులు చేయిం చకపోవడంతో వాహన దారులు అవస్థలు పడుతున్నారు. ప్రతి సోమవారం కురుమ వాడ వద్ద వారాంతపు సంత జరుగుతున్న సమయంలో సమస్య మరింత జఠిలంగా మారుతున్నది. అసలే ఇరుకు రోడ్డు, ఆపై రోడ్డుపై కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేయడంతో రాకపోకలకు వాహనదారులు గంటల తరబడి వేచిఉండాల్సిన దుస్థితి. మరో వైపు ఈ రహదారిని 100 ఫీట్ల మేర విస్తరించాలని గతంలోనే హెచ్ఎండీఏ నిర్ణయించినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారం భించకపోవడంతో ట్రాఫిక్ సమస్య తీవ్ర రూపం దాల్చింది. ఇప్పటికైనా హెచ్ ఎండీఏ అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించాలని సూరారం వాసులు, వాహ నదారులు కోరుతున్నారు.

# ఇందిరమ్మ పేస్-2లో నివసిస్తున్న పేద ప్రజల పై అధికారుల కక్షసాధింపు తగదు

## బలహీనల పై బలవంతుల దౌర్జన్యం నశించాలి.
## కె. యేసు రత్నం సిపిఐ రాష్ట్ర నాయకులు.

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ పేస్ -2లో నివసిస్తున్న పేద ప్రజలను కొంత కాలంగా ప్రక్కనే వున్న కాలనీ అధ్యక్షులు పిర్యాదుల పేరుతో అనేక రకాలుగా వారిని ఇబ్బందులకు, భయభ్రాంతులకు గురించేస్తున్నారు అని సిపిఐ ఆధ్వర్యంలో ఇందిరమ్మ పేస్ - 2 సందర్శించడం జరిగింది. అనంతరం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ శామ్ సుందర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు కె. యేసు రత్నం, బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ బలహీనల పై బలవంతులు బలప్రయోగం చేయడం సారి కాదు అన్ని సూచించారు. పదే పదే రోడ్డులను వెడల్పు చేస్తున్నాము అనే నేపంతో అధికారులు పేద ప్రజల పై దౌర్జన్యం చేస్తున్నారు అని నిన్న కొంత మంది అధికారులు రోడ్డు వెడల్పు చేస్తున్నాము అన్ని రోడ్డు ప్రక్కన వున్న ఒక ట్రైలర్ డబ్బా వేసుకొని చాలా కాలంగా స్థానికుల బట్టలు కుడుతన్నారని నిన్న ఆ వ్యక్తి డబ్బాను తొలగించారన్నారు. అది పూర్తిగా అన్యాయం అన్ని వారు ఖండించారు. అలాగే కేవలం ఇందిరమ్మ పేస్ -2 రోడ్డు వెడల్పు



చేయడమే కాకుండా ఇక్కడ అయితే రోడ్డు ఆక్రమిచ్చారో అక్కడ తొలగించాలి. కానీ కేవలం పేద ప్రజలవి మాత్రమే తొలగిస్తాము అంటే పేద అన్యాయం చేస్తాము అంటే సిపిఐ పార్టీ సేవించదు అన్ని వారు గుర్తు చేస్తారు. అలాగే ఇందిరమ్మ పేస్ - 2 పేద ప్రజలకు న్యాయం జరిగే వరకు సిపిఐ పార్టీ పోరాటం చేస్తుంది అన్ని వారు డిమైండు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆశి. యాదయ్య, పొన్నికంటి దస్తగిరి, కుమార్, తులసి, చంద్రవతి, వెంకటేష్, లక్ష్మి, చందు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య ఆదిభట్ల పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఫిట్ ఇండియా మూ మెంట్





## విద్యార్థులకు ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమము.

**హైదరాబాద్ నీలగిరి వార్త**

**(నవంబర్ 27):**

ఆదిభట్ల శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా ఫిట్ ఇండియా మూమెంట్ ను నిర్వహించడం జరిగిందని దిల్సుక్నగర్ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏ.జి .ఎం సతీష్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తుర్కయంజాల్ చెందిన ఎం.డి డి సతీష్ ఆధ్వర్యంలో వివిధ విభాగాలకు చెందిన డాక్టర్లు మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఇందులో వివిధ భాగాలకు చెందిన కండ్లు ,ముక్కు, చెవి ,చర్మం, గొంతు అలాగే శరీరానికి సంబంధించిన పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను విద్యార్థిని విద్యార్థులకు అందించారు. అలానే షుగర్ టెస్ట్ మరియు బిపి చెకప్ లను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమం నిర్వహించడంపై పాఠశాల ప్రిన్సిపల్స్ సతీష్, హుస్సేన్ లు హర్షం వ్యక్తం చేశారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు మరియు శుభ్రతలను పాటించాలని తెలియజేశారు. అలానే శరీర దృఢత్వము మానసిక స్థైర్యం, ఆత్మస్థైర్యము కలిగి ఉండాలని దీని ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ .ఐ వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి కోఆర్డినేటర్స్ పుల్లారావు ,రవి కుమార్,రఘువంశి వైస్ ప్రిన్సిపల్స్ చంద్రశేఖర్ ,వాహిని. ఎం ఓ లు వెంకటేశం గౌడ్, సయ్యద్ ఇస్మాయిల్. డీన్స్ మహిపాల్, సాయికుమార్. ఇన్చార్జి లు రమేష్, సుధాకర్, యాదగిరి రావు, శ్రీనివాస్. ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మల్కాపూర్ లో మొదటి నామినేషన్

**తాండూరు,నవంబర్ 27నీలగిరివార్త:**

తాండూరు మండలం మల్కాపూర్ గ్రామంలో మొదటి నామినేషన్ వేశారు. గురువారం మల్కాపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా విజయలక్ష్మి చంద్రశేఖర్ గౌడ్ (ఆర్.సి గౌడ్ భార్య) మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి , జిల్లా కో ఆప్షన్ మాజీ ఉపాధ్యక్షులు శంశోధిన్ , గ్రామ మాజీ ఉప్పసర్పంచ్ షేక్ హసేన్ పటేల్ గ్రామ పెద్దలు , గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా శ్రీరామానుజం వారి వివాహ వేడుకలు

**హాజరైన పలువురు నాయకులు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

స్థానిక ఉర్సు గుట్ట, ఆకుతోట ఫంక్షన్ హాల్ లో జరిగిన పెద్ద కోరుపోలు మండలం నెక్కొండ మండలం నాగేంద్ర స్వామి ఆలయం శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి వ్యవస్థాపక ధర్మకర్త, జిల్లా టిఎన్జివో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ సాయి నగర్ కాలనీ, వరంగల్ అధ్యక్షులు, చాత్తాద వైష్ణవ సంగం అధ్యక్షులు శ్రీ రామానుజం జగదీస్వర్ వారి తనయుడు అరవింద్ భార్గవి నూతన దంపతులను ఆశీర్వదించిన జిల్లా అధ్యక్షులు, వికాస తరంగిణి బాధ్యులు దాస్యం. రంగనాథ స్వామి, ఆ సంగం బాధ్యులు వరయోగుల శ్రీనివాస్, రవి దాస్యం, నీరజ, సత్యనారాయణ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా రంగనాథ స్వామి మాట్లాడుతూ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లో జగదీశ్వర్ సేవలు, ఆలయ ధర్మకర్త గా ఆధ్యాత్మిక సేవలో తరిస్తూ కుల సంగం లో అటు రాజకీయ పరంగా రానిస్తూ ఆరోగ్యం సహకరించకున్న తనకంటూ ఒక విశిష్ట సేవలు సమాజానికి అందిస్తూ ఈ రోజు కుమారుడి వివాహం ఆనంద సమయాన వారికీ వారి కుటుంబానికి దైవానుగ్రహం కలగాలని ఆశిస్తూ వచ్చిన పెద్దలు హరి



పురం. సునంద. రవీంద్ర నాధ్, రంగ నాథ స్వామ, వరయోగుల. శ్రీనివాస్, ప్రసాద్, మిట్టపల్లి. శ్రీనివాస్, కృష్ణ దాస్యం, రవి, పుల్లక్కడం సత్యనారాయణ, దామోదర్ తాడూరి. గిరిధర కృష్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా సంఘ అధ్యక్షులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా నిర్వహించాలి

**ఎన్నికల సాధారణ పరిశీలకులు, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయ దేవి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా, పగడ్బందీగా నిర్వహించాల్సిన అవసరం ఉందని గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయ దేవి అన్నారు. గురువారం కలెక్టరేట్లో శ్రీమతి బాల మాయ దేవి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్, వ్యయ పరిశీలకులు సునాయన చౌహాన్ లతో కలసి ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణ, ఏర్పాట్లు, భద్రతా చర్యలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు బాల మాయ దేవి మాట్లాడుతూ నోడల్ అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి సాంకేతిక నైపుణ్యన్నీ ఉపయోగించుకొని పనిచేయాలని, ఎన్నికలు ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు అందరు తమ ఓటు హక్కును ఉపయోగించుకొనే విధంగా వారికి అవసరమైన చర్యలను తీసుకోవాలని సూచించారు. నిబంధనల మేరకు అభ్యర్థుల ప్రతి పైసా లెక్కించాలని అన్నారు. అధికారులందరూ చాలా జాగ్రత్తగా అప్రమత్తతతో పనిచేయాలని సూచించారు. అధికారులు ఇన్ఫర్మేషన్ వ్యవస్థను రూపొందించుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా కట్టుదిట్టమైన వ్యవస్థ అమలు చేస్తూ ప్రత్యేకంగా ఎఫ్ఎస్టీ (ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్) మరియు ఎస్ఎస్టీ (స్టాటిక్ సర్విలెన్స్ టీమ్) బృందాలు నిరంతరం నిఘా ఉంచాలన్నారు. ఓటర్లను ఆకర్షించే డబ్బు, మద్యం, బహుమతులు, ఇతర వస్తువుల పంపిణీపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయలన్నారు ఎన్నికలు స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా, భయరహిత వాతా వరణంలో జరుగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతీ ప్రక్రియ కూడా నిబంధనల ప్రకారం,




బాధ్యతాయుతంగా అమలు చేయాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధారణ పరిశీలకులు బాల మాయ దేవి , వ్యయ పరిశీలకులు సునాయన చౌహాన్ లకు జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లాలో మూడు దశల్లో నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్ల పూర్తి వివరాలు అందించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం, బ్యాలట్ బాక్సుల, రవాణా, జోన్లు, రూట్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక చర్యలు, ప్రహరీ, సిబ్బంది వంటి అన్ని అంశాల్లో పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికలు పూర్తిస్థాయి పారదర్శకతతో జరగేలా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. డిసిపి అంకిత్ కుమార్ జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి తీసుకుంటున్న చర్యలు, సమస్యాత్మక ప్రాంతాల్లో చేపడుతున్న చర్యలు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, గురించి వివరించారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, జిల్లా నోడల్ అధికారులు, ఆర్డీఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీ ఏర్పాట్లతో పంచాయితీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిద్దాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.**

త్వరలో నిర్వహింబడే గ్రామ పంచాయితీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకుగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. నెలవారి నేర సమీక్షా సమావేశంలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అధ్వర్యంలో గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాల యములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్కు చెందిన పోలీస్ అధికారులు పాల్గన్న ఈ సమావేశంలో ముందుగా త్వరలో మూడు విడతలు జరగబోయే పంచాయతీ ఎన్నికలను సజావు నిర్వహించేందుకు గాను తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, పోలీస్ స్టేషన్ వారిగా ఎన్నికలు జరిగే గ్రామ పంచాయితీల వివరాలతో పాటు సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాలు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధించిన స్టేషన్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి ప్రణాళికబద్ధంగా పనిచేయాల్సి వుంటుందని. ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాల్సి వుంటుందని. నామినేషన్ మొదలు కొని ఎన్నికలు ముగిసే వరకు పోలీస్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సి వుంటుందని. సరైన రీతిలో బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని. గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నేరస్తులతో పాటు, ఎన్నిక సమయంలో నేరాలకు పాల్పడేవారు, పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులను బైండోవర్ చేయాలని, ఎన్నికలు జరిగే గ్రామాలకు పోలీస్ అధికారులు నిరంతరం సందర్శిస్తూ ఎన్నికలను సజావుగా కొనసాగేందుకుగా స్థానిక గ్రామస్తులతో సమన్వయం చేసుకోవాలని. ప్రధానంగా ఎన్నికలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుండంతో పక్క జిల్లాల నుండి బందోబస్తు విధులు నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది రావడం వుండదని, కావున ప్రస్తుతం మనకు అందుబాటులో వున్న పోలీస్ సిబ్బంది వినియోగించుకోని అధికారులు ఎన్నికల బందోబస్తు నిర్వహించుకోవాలని, పోలీస్ స్టేషన్ పరిధిలోని లైసెన్స్ కలిగిన అయుధ యజమానులు తమ తుపాకులను సమీప పోలీస్ స్టేషన్లో డిపాజిట్ చేసే విధంగా స్టేషన్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. అనంతరం పెండిరగ్ కేసులు, నిందితుల అరెస్టులు, నేరాల నియంత్రణ కోసం తీసుకుంటున్న చర్యలు మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజ మహేంద్ర నాయక్, కవిత,ఏ.ఎస్పీలు శుభం, చైతన్య, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్, బాలస్వామి, సురేశ్కుమార్, శ్రీనివాస్తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు ఈ సమావేశంలో పాల్గోన్నారు.



# ఏవివి జూనియర్ కళాశాలలో వైభవంగా బోధన జయంతి వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఏవీ వీ జూనియర్ కళాశాలలో భక్తిశ్రద్ధలతో పోతన జయంతి వేడుకలు జరిగినవి సభా అధ్యక్షత వహించిన జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏభు జే 0దర్ రెడ్డి విద్యార్థులలో చిన్నతనము నుండి భక్తి జ్ఞానమును పెంపొందించి సమాజంలో ఉన్నత స్థానంలో నిలబడుటకు గత 60 సంవత్సరాల నుండి ఈ పోతన జయంతి వేడుకలు నిర్వహిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడుతున్నామన్నారు ఈ కార్యక్రమంలోపాలకవర్గ సభ్యులు ఆచార్య ఎస్ ఎస్ వి ఎన్ శర్మ ముఖ్య అతిథిగా విచ్చేసిపోతన గారి కవితా వైభవమును వీనులవిందుగా వివరించారు ఆ మహానుభావుడు ఇక్కడ జన్మించడం ఓరుగల్లు వాసుల అదృష్టమని సంసారం అనే సముద్రము నుండి ఎలా బయటపడాలో అట్లాగే శ్రమ దమాది గుణములకు దూరంగా ఉండి చక్కటి జీవితాన్ని గడపడానికి పోతన రచించిన భాగవతంజీవితం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు విచ్చేసిన సనాతన ధర్మం యొక్క విలువలను పోతన భాగవతం మనకు చక్కగా అందజేస్తున్నదని అహంకారం ప్రదర్శించే వారిని ఏ దేవతలు కూడా రక్షించలేరని దక్ష యజ్ఞం ద్వారా పోతన నిరూపించాడని తెలు గువారి అందరి హృదయాలలో నిలిచిన భక్తకవిగా పోతన చిర కీర్తిని సంపాదించుకున్నాడన్నారు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ సత్యనారాయణ పోతన జయంతి వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉన్నదన్నారు పోతన జయంతి ప్రాశస్త్యమును తెలియజేస్తూ తెలుగు అధ్యాపకులు గందె శ్రీనివాస్ పోతన జయంతికి సంబంధించి ముందుగానే మన త్రినాగరిలోని 68 పాఠశాలల నుండి 1600 మంది విద్యార్థులు పోతన భాగవత పద్య పటన పోటీలలో పాల్గొని తరించారని పోతన భాగవతం విద్యార్థుల జీవితాలను ఎంతగానో తీర్చిదిద్దుతుందని బాల్యంలోనే భక్తిరస ప్రధానమైన పోతన భాగవత పద్యాలు విద్యార్థుల నాలుకల మీద నిలవడం మనందరి అదృష్టం అన్నారుఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కరస్పాండెంట్ డాక్టర్ చందా విజయ్ కుమార్ శాశ్వత సభ్యులు శ్రీ చందా శ్రీకాంత్ పాలకవర్గ సభ్యులు బరుపాటి గోపి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు, పుర ప్రముఖులు అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థి బృందము పాల్గొని విజయవంతం చేశారు ఇటీవల జరిగిన భాగవత పద్య పటన వ్యాసరచన వక్తృత్వ పోటీలలో విజేతలైన వివిధ పాఠశాలల కళాశాలల విద్యార్థులకు ముఖ్య అతిథి చేత బహుమతి ప్రధానం చేయడం జరిగింది.



# పారిశుధ్య సిబ్బందికి త్వరలో స్వెట్టర్ ల అందజేత

**నగర మేయర్ గుండు సుధారాణి.**

**బుధవారం అర్ధరాత్రి స్వీపింగ్ మిషన్ల నిర్వహణ, పారిశుద్ధ తీరు పరిశీలన.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



పారిశుధ్య సిబ్బందికి త్వరలో స్వెట్టర్ల ను అందజేయనున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. బుధవారం అర్ధరాత్రి స్వీపింగ్ యంత్రాల పనితీరు తో పాటు హన్మకొండ చౌరస్తా పోచమ్మ మైదాన్ కూడలి ప్రాంతాల్లో మేయర్ క్షేత్ర స్థాయిలో లో సందర్శించి స్వీపింగ్, పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించి సమర్ధవంతం గా చేపట్టుటకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ సిబ్బంది స్వీపింగ్ నిర్వహణ తీరు బాగుందని గత సంవత్సరం మాదిరిగా శీతాకాలం ఉమానందున త్వరలోనే సిబ్బందికి స్వెట్టర్లను అందజేస్తామని తెలిపిన మేయర్ స్వీపింగ్ యంత్రాల పని తీరును స్వయం గా పరిశీలించారు. ఈ కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్ యాదవ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

**ఉత్సవాల ప్రచార పోస్టర్ ఆవిష్కరణ**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో జనవరి 25న నిర్వహించనున్న స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల ప్రచార పోస్టర్ ను కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు,సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య బి సురేష్ లాల్ తెలుగు వెలుగు సాహితీ వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ తో కలిసి ఆవిష్కరించారు. గురువారం విశ్వవిద్యాలయంలోని అర్ధశాస్త్ర విభాగంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ లాల్ మాట్లాడుతూ తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద,సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించాలనే సంకల్పం గొప్పదన్నారు. సంస్థ ఆధ్వర్యంలో పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను కొనియాడారు. సురేష్ లాల్ ను సంస్థ బాధ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక చైర్మన్ పోలోజు రాజ్ కుమార్,వేముల తిరుపతి రెడ్డి,జోనగోని యాదగిరి గౌడ్,సుద్దాల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన జనగామ జిల్లా అధ్యక్షురాలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన లకావత్ ధన్వంతి కి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో అన్ని వర్గాల నాయకులను కలుపుకొని పోవాలని తెలిపారు. జిల్లాలో పార్టీ పటిష్టానికి తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. అనంతరం లింగాల ఘనపూర్ మండలం జీడికల్ గ్రామం నుండి మాజీ వైస్ ఎంపిపి కొండబోయిన కిరణ్ కుమార్, కొండబోయిన కేకే రాములు, నర్సిరెడ్డి తోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శివకుమార్, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తొలి దశ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం నేటి నుండి ప్రారంభమవుతుందంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం ఎల్కతుర్తి మండలం, కేశవపూర్ గ్రామంలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై సీపీ సంబంధించిన పోలీస్ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ సంబంధించి రెవెన్యూ, పోలీసు అధికారులు సిబ్బంది, అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనలపై పోలీస్ కమిషనర్ పలుసూచనలు చేయడంతో పాటు, స్వీకరణ కేంద్రాల్లో భద్రతాపరంగా పోలీసులు పగడ్బంది ఏర్పాటు చేసుకోవాల్సిందిగా సిపి అధికారులు ఆదేశించారు. పోలీస్ కమిషనర్ వేట సెంట్రల్ జోన్ డిసిపి కవిత, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమే ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్, ఎస్.ఐ ప్రవీణ్ కుమార్ తో పాటు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# హనుమకొండ జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి రోజు నామినేషన్ల వివరాలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లాలో తొలి విడతలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో ఉదయం 10:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ పత్రాలను అభ్యర్థుల నుంచి అధికారులు స్వీకరించారు. భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాలలో క్లస్టర్ల వారీగా గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో సర్పంచ్ స్థానాలకు 86 నామినేషన్లు, వార్డు స్థానాలకు 61 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో భీమదేవరపల్లి మండలంలో సర్పంచ్ స్థానాలకు 30 నామినేషన్లు, వార్డు స్థానాలకు 22 నామినేషన్లు వేశారు. ఎల్కతుర్తి మండలంలో సర్పంచ్ 20, వార్డు స్థానాలకు ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. కమలాపూర్ మండలంలో సర్పంచ్ 36, వార్డు స్థానాలకు 34 నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు.

# కాళోజీ హెల్త్ వర్సిటీ పరీక్షల నియంత్రణ విభాగం సీజ్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఆరోగ్యశాఖ కార్యదర్శి ఆదేశాలతో కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య జవాబు పత్రాలను స్కాన్ చేసిన కంప్యూటర్లను ఎమ్మార్వో సమక్షంలో సీజ్.విశ్వవిద్యాలయం పీజీ వైద్య విద్య మార్కుల రి వాల్యుయేషన్ ప్రక్రియపై వచ్చిన ఆరోపణలతో ప్రభుత్వం కీలక నిర్ణయం.

# ఆకతాయిల నిర్వాకం -మిర్చి తోట దగ్ధం

నీలగిరి వార్త వైరా:/

కొణిజర్ల మండలం అమ్మపాలెం గ్రామంలోని ఆకతాయిల చేసిన నిర్వాకం కారణంగా అమ్మపాలెంలో రైతుకు లక్ష రూపాయలకు పైగా నష్టం వాటిల్లింది. అంతకుముందే పది రోజుల క్రితం తనికెళ్ల రోడ్డుపై బోల్తా పడిన సోప్ ఆయిల్ ట్యాంకర్ నుంచి నేల పాలైన ఆయిల్ .బుధవారం రోజు నేల పాలైన ఆయిల్ గుర్తు తెలియని వ్యక్తి నిప్పంటిచ్చాడు. దీంతో పక్కనే ఉన్న రైతు కట్ల లాలయ్యకు చెందిన 8 గుంటల మిర్చి తోట పై వ్యాపించాయి కోతకు సిద్ధంగా ఉన్న పంట కాలిపోవడంతో రైతు లాలయ్య లబోదిబోమంటున్నాడు



## మీడియా సెంటర్ ను ప్రారంభించిన కలెక్టర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని వరంగల్ జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో ని డిపిఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ) ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ప్రారంభించారు.మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, పిడి హౌసింగ్ గణపతి, ఆదనవు పీఆర్ ఓ ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.



# బాల రచయిత్రి కొల్లి చంద్రికకు అంతర్జాతీయ గుర్తింపు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి

నవంబర్ 27:



ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా ప్రపంచ సాహిత్య వేదిక నవంబర్ 30న ఆన్లైన్లో 13 గంటల పాటు అంతర్జాతీయ బాల రచయితల సమ్మేళనం- బాలసాహిత్య భేరి-2025 ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ విశేషమైన కార్యక్రమంలో పాల్గొనుటకు ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్ ఎస్ సి కాలనీ పదవ తరగతి విద్యార్థిని,బాల రచయిత్రి కుమారి కొల్లి చంద్రిక ఎంపికయ్యారు. కథ,కవిత్వం, గేయం, పద్యం విభాగాల్లో ప్రపంచవ్యాప్తంగా 101 మంది బాల, బాలికలు పాల్గొంటుండగా చంద్రిక కథ విభాగంలో తన కథను మూడు నిమిషాల్లో వినిపిస్తుంది. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ లు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు , ప్రఖ్యాత బాల సాహితీవేత్తలు, జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొంటున్న ఈ కార్యక్రమంలో తమ పాఠశాల విద్యార్థినికి అరుదైన అవకాశం కల్పించినందుకు తానా అధ్యక్షులు డాక్టర్ నరేన్ కొడాలి ,తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు డాక్టర్ తోటకూర ప్రసాద్ ,సమన్వయకర్త చిగురుమల్ల శ్రీనివాసుకు కృతజ్ఞతలు. బాలసాహితీవేత్త కవి రచయిత తెలుగు ఉపాధ్యాయులు కోంద్రు బ్రహ్మంగారి ప్రోత్సాహంలో చంద్రికకు ఈ అవకాశం లభించడం ముదావహం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా దుర్గాభవాని తెలిపారు.

# బ్యాంకు రుణాలను మహిళా గ్రూపు సభ్యులు సరైన సద్వినియోగం చేసుకోవాలి

కార్పొరేటర్ మరుపల్లి రవి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మహిళా గ్రూపు సభ్యులు బ్యాంకు లు ఇస్తున్న రుణములు సరిఅయిన విధంగా సద్వినియోగం చేసుకున్నట్లయితే వారి జీవన విధానం సాఫీగా సాగుతుందని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు బుధవారం రోజున సిఆర్సి భవన్లో సరోజినీ దేవి ఫస్ట్ తులసి మహిళా సమైక్యల జనరల్ బాడీ సమావేశానికి కార్పొరేటర్ మరుపల్ల రవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడినారు నేటి సమాజంలో మహిళలకు ప్రభుత్వంలు పెద్దపీట వేస్తుందని మహిళలు ఆర్థికంగా బలపడడానికి బ్యాంకు లు ఎటువంటి షరతులు లేకుండా నమ్మకంతో రుణములు ఇస్తున్నారని రుణం పొందిన గ్రూప్ సభ్యులు ప్రతినెల క్రమం తప్పకుండా కిస్తీ రూపంలో చెల్లించాలని ఆయన కోరారు. డివిజన్లో ఎవరైనా చిరు వ్యాపారం చేసుకున్న వారికి రుణ సదుపాయం పొందవచ్చు అన్నారు బ్యాంకులో జీవిత బీమా చెల్లించినట్లయితే అటువంటి వారికి ఏమైనా రిస్క్ కలిగినచో బ్యాంకుల ద్వారా ఇన్సూరెన్స్ పొందవచ్చు అన్నారు నేటి రోజులలో అనేక మోసాలు జరుగుతున్నాయని ఎవరడిగినా ఓటిపి లు చెప్పవద్దన్నారు దివి 1/4/2024 నుండి 31/3/2025 వరకు జరిగిన ఆదాయం లను పరిశీలించి వార్షిక నివేదికను అధ్యక్షురాలు చదివి వినిపించగా పొదుపు గ్రూపు సభ్యులు చప్పట్లతో ఆమోదించినారు జనరల్ బాడీ సమావేశంలో సి ఓ సునీత పట్టణ సమైక్య ఆర్పి రేణుక,



ఆర్పీలు డి శ్రీలత, కే రాధిక, సరోజన దేవి, ఫస్ట్ సమైక్య ఓ బి మెంబర్లు కృష్ణవేణి, వీణ, హైమావతి, కళావతి, రాధిక, తులసి, సమాఖ్యఓబీ మెంబర్లు కే హేమలత, జి సంధ్య, ఎస్ కరుణ, ఎం స్వరూప ,ఏ కోమల ఆర్పీలు ,ఎం మాధవి, ఎల్ స్వర్ణలత, పి కవిత పొదుపు గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి డివిజన్ లో జేసిబి ల, సక్కింగ్ మిషన్ వినియోగానికి షెడ్యూలు రూపొందించండి

నగర మేయర్ గుండు సుధారాణి.

కమిషనర్ తో కలిసి వెహికల్ షెడ్ లో క్షేత్ర స్థాయి లో పరిశీలన.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగరం లోని 66 డివిజన్ లలో జేసిబి ల, సక్కింగ్ మిషన్ల వినియోగానికి షెడ్యూలు రూపొందించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు గురువారం బాల సముద్రంలో బల్దియా నిర్వహిస్తున్న వెహికల్ షెడ్ ను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి క్షేత్ర స్థాయిలో సందర్శించి సమర్థవంతం గా చేపట్టుటకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ లో భాగం గా బల్దియా పరిధి లో రెండు సర్కిల్ ల వారిగా 6 జే సి బి వాహనాలు అందు బాటు లో ఉంచి కనీసం ప్రతి 15 రోజులకు ఒకసారి ఒక డివిజన్ లో ప్రత్యే కంగా వినియోగానికి చర్యలు చేపట్టాలని తద్వారా కార్పొరేటర్ లు వారి డివిజన్ లలో శానిటేషన్ పనుల నిర్వహణకు అందుబాటు లో ఉండేలా చూడాలని తెలిపారు. కార్పొరేటర్ లకు ఇట్టి సమాచారాన్ని అందజేయాలని అన్నారు. సక్షన్ వాహనానికి షెడ్యూలు రూపొందించి నీరు నిలిచివుండే ప్రాంతాల్లో ఈ యంత్రం ద్వారా తొలగింపు చేపట్టేలా చూడాలని ఇట్టి వాహన కదలికలు ఐసిసిసి కి అనుసంధించాలని అన్నారు. డంప్ యార్డ్, ట్రాన్స్ఫర్ స్టేషన్ లలో పంక్చర్ యూనిట్ ఏర్పాటు చేయాలని అన్నారు. చెత్త తరలింపు వాహనాలు ఎక్కడైనా ఆకస్మాత్తుగా బ్రేక్ డౌన్ ఐతే వాటికి మరమత్తులు చేపట్టడానికి ఒక మొబైల్ వాహనాన్ని ఏర్పాటు చేసి అత్యవసరం గా మరమ్మత్తులు అందించేలా చూడాలని ఆదేశించారు. కొన్ని స్వచ్ఛ ఆటో లకు మైక్ సెట్ లు లేవని వెంటనే ఏర్పాటు చేసి తడి పొడి చెత్తను వేరుగా అందించేలా అవగాహన



కలిగించాలని అన్నారు. మరమత్తులకు గురి అయిన స్వచ్ఛ ఆటో లకు వెంటనే మరమ్మత్తులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని మేయర్ తెలిపారు. పారిశుధ్య పనులకు ఆటంకం కలుగకుండా తాత్కాలికం గా అట్టి ఆటోల స్థానం లో ట్రాక్టర్ లను ఏర్పాటు చేసి చెత్త తరలింపు చేపట్టాలని మేయర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఈ సత్య నారాయణ, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ లు మహేందర్, రవికుమార్, మాధవి లత, డి ఈ లు రాజ్ కుమార్, రాగి శ్రీకాంత్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను, ఏ ఈ లు ఫణి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

ఎల్కతుర్తి మండలంలోని

ఎల్కతుర్తి, దామెర, గోపాల్ పూర్

క్లస్టర్ గ్రామపంచాయతీ

కార్యాలయాలలో నామినేషన్ల

స్వీకరణ ఏర్పాట్లను పరిశీలించిన.

జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల కు సంబంధించి పోటీచేసే అభ్యర్థుల నుంచి నామినేషన్ ల స్వీకరణ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు.హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలు అయిన ఎల్కతుర్తి, దామెర, గోపాల్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో క్లస్టర్ల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గురువారం కలెక్టర్ పరిశీలించారు. ఎల్కతుర్తి గ్రామపంచాయతీ కార్యాలయం( క్లస్టర్) నామినేషన్ల స్వీకరణ కేంద్రం వద్ద ఎల్కతుర్తి, బావుపేట, ఆరెపల్లి గ్రామాలు, దామెర గ్రామపంచాయతీ కార్యాలయం క్లస్టర్ నామినేషనన్ల స్వీకరణ కేంద్రం వద్ద దామెర, చింతలపల్లి, ఇందిరా నగర్ గ్రామాలు, గోపాల్ పూర్ గ్రామపంచా యతీ కార్యాలయం నామినేషన్ స్వీకరణ కేంద్రం వద్ద గోపాల్ పూర్, కోతుల నడుమ, శాంతి నగర్, వల్బాపూర్ గ్రామాల సర్పంచ్, వార్డు స్థానాలకు అభ్యర్థుల నుండి నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాల వద్ద ఎలక్షన్ నోటీస్, ఓటర్ల జాబితా, హెల్ప్ డెస్కను కలెక్టర్ పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను అధికారులు జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ సీ నోడల్ ఆఫీసర్ ఆత్మారాం, జడ్పీ సీఈవో రవి, ఎల్కతుర్తి తహసిల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీఓ రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్, వార్డు స్థానాలకు ఈ నెల 27,28, 29 తేదీల్లో నామినేషన్లను స్వీకరిస్తారు. ఈనెల 29న నామినేషన్ల దాఖలుకు ఆఖరి గడువు. 30వ తేదీన నామినేషన్ల స్క్రూట్నీ, డిసెంబర్ మూడో తేదీన నామినేషన్ల ఉపసంహరణ, ఇదే రోజు పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా, డిసెంబర్ 11న ఉదయం 7 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎన్నికలు, డిసెంబర్ 11 తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు, సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికైన అభ్యర్థుల ప్రకటన ఉంటుంది. గోపాల్ పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మీడియాతో కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో మొదటి విడతలో నేడు భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు.



జిల్లాలో 210 గ్రామపంచాయతీలు, 1986 వార్డు స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. మొదటి విడత మండలాల్లో క్లస్టర్ల వారిగా నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి విడత ఎన్నికలు జరగనున్న భీమదేవరపల్లి ఎల్కతుర్తి కమలాపూర్ మండలాల్లో 24 క్లస్టర్లు ఉన్నాయన్నారు. జిల్లాలో మొత్తం 74 క్లస్టర్లు ఉన్నట్లు చెప్పారు. క్లస్టర్ల వారీగా నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎఫ్ ఎస్ టి బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి విడతలో ఎన్నికలు జరుగుతున్న భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో స్టాటిక్ సర్వేలెన్సు టీమ్స్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల్లో ఎలాంటి రాజకీయ పార్టీల హోర్డింగ్ లు, బ్యానర్లు, గోడ ప్రతులు, రాతలు ఉండకూడదని, ప్రైవేట్ స్థలాల్లో ప్రభుత్వ అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు ఉండవని అన్నారు. ఎన్నికల రోజునే వార్డు మెంబర్, సర్పంచుల ఓట్ల కౌంటింగ్ ఉంటుందని, కౌంటింగ్ తదుపరి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు. ఉప సర్పంచ్ ఎన్నిక తర్వాతి రోజు ఉంటుందన్నారు. 210 గ్రామపంచాయతీలలో 52 గ్రామపంచాయతీలను సమస్యాత్మక జాబితాలో ఉన్నాయని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు అదనంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మైక్రో అబ్జర్వర్లను కూడా నియమించినట్లు తెలిపారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల కోడ్ ను పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో మీడియాసెంటర్ ప్రారంభం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రామపంచాయతీ రెండో సాధారణ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మీడియా సెంటర్లో చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి వివరాలను డిఆర్డిఓ మేన శ్రీను, ఇన్చార్జి డిపిఆర్ఓ అయూబ్ అలీని అడిగి తెలుసున్నారు. మీడియా సెంటర్లో గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్, ఎన్నికల సంఘం నియమ నిబంధనలు, జిల్లాలో మండలాల వారీగా మూడు విడతల్లో జరగనున్న గ్రామపంచాయతీల ఎన్నికల షెడ్యూల్ వివరాలు, ఓటర్ల వివరాలు, పోలింగ్ కేంద్రాల వివరాలను అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను



గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 30న చలో హైదరాబాద్ బీసీల యుద్ధభేరి సభను విజయవంతం చేయాలి

**కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుట్ర పూరితంగానే బీసీ ల రిజర్వ్ స్థానాలను జనరల్ కు మళ్లించారు. బీసీ జేఏసీ వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ .**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను నిట్టనిలువున తగ్గించి బీసీ లను రాజకీయ సమాధి చేయడం కోసం కాంగ్రెస్, బిజెపి పార్టీలు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయని వారి కుట్రల ఫలితంగానే 60 శాతం ఉన్న బీసీలకు 17 శాతం కూడా రిజర్వేషన్లు దక్కకుండా పో యాని బీసీ జేఏసీ చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆరోపించారు. గురువారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సం పేటలో జరిగిన సమావేశంలో బీసీ జేఏసీ చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ జీవో నెంబర్ 46 తో 17 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయడంతో కేవలం 276 సర్పంచ్ స్థానాలు మాత్రమే బీసీలకు కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు వేలకు పైగా బీసీ సర్పంచ్ స్థానాలకు గండి కొట్టి బీసీలకు రావలసిన రిజర్వ్ స్థానాలను జనరల్ స్థానంలో కేటా యించి తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా అధిపత్య కులాల రాజ్యాన్ని గ్రామస్థాయి నుండి తీసుకువచ్చేందుకు కుట్రలు చేస్తు న్నారని ఆయన మండిపడ్డారు రాష్ట్రంలో 30 మండలాల్లో ఒక్క గ్రామపంచాయతీ కూడా బీసీలకు రిజర్వు కాలేదని అంతే కాకుండా 80 మండలాల్లో అరకొర ఒకటి రెండు మాత్రమే రిజర్వ్ అయ్యాయని మరికొన్ని గ్రామపంచాయతీలకు ఒక్క గ్రామపంచాయతీ కూడా బీసీలకు రిజర్వ్ కాలేదని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికే తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు ఈ నెల 30న చలో హైదరాబాద్ పేరుతో ఇందిరాపార్క్ వద్ద జరిగే బీసీల రాజకీయ యుద్ధభేరి సభకు



వరంగల్ జిల్లా వ్యాప్తంగా బీసీ మేధావులు ఉద్యోగులు విద్యార్థులు మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి బీసీ ల రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయా లని డ్యాగల శ్రీనివాస్ పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరు రవి ముదిరాజ్, జిల్లా వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా నాయకులు బుర్ర సుదర్శన్ గౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, పట్టణ యూత్ అధ్య క్షుడు గోపగాని నాగరాజ్, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజ య, నర్సంపేట పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్, మద్దెల కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేపల్లి బండ్ పై కొనసాగుతున్న పనులలో వేగం పెంచండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.హన్మకొండ వరంగల్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలన. గ్రేవ్ యార్డ్ లో పూర్తయిన అభివృద్ధి పనుల పరిశీలన సందర్శన.**

**వరంగల్ బ్యూటీ నీలగిరి వార్త.**

వడ్డేపల్లి బండ్ పై కొనసాగుతున్న పను లలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదే శించారు.గురువారం నగర పరిధి లోని ప్రశాంత్ నగర్ లో గల ఎస్ టి పి,వడ్డేపల్లి బండ్, కరీమాబాద్ శాంతి నగర్ స్మశాన వాటిక తో పాటు శ్యాయం పేట ప్రాం తాల్లో క్షేత్ర స్థాయిలో సందర్శించారు.ఈ సందర్భం గా కమిషనర్ హన్మకొండ ప్రశాంత్ నగర్ లో 15 ఎమ్ ఎల్ డి, ఎస్ టి పి ని క్షేత్ర స్థాయిలో సందర్శించి నిర్వ హణ ను పరిశీలించి అడిగి తెలుసు కున్నారు. వడ్డే పల్లి బండ్ పై కొనసా గుతున్న పనుల పురోగతిని పరిశీలించి పనులు చాలా నెమ్మదిగా కొనసాగు తున్నాయని కాంట్రాక్టర్ కు నోటీసు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. బండ్ పై కొనసాగుతున్న సైకిల్ ట్రాక్ పనులు, మీడియన్ లో బ్యాక్ ఫిల్లింగ్, లాండ్ స్కేప్ డిజైన్, రిటైనింగ్ వాల్ , హార్టికల్చర్ విభాగం వారు కొన్ని ప్రతి పాదనలు అందించిన నేపథ్యం లో ఆయా డిజైన్ ల గురించి అడిగి తెలుసుకొని ఆమోదించిన కమిషనర్ బండ్ పై అభివృద్ధి పనులు వేగవంతం గా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ డిసెంబర్ లోగా స్మార్ట్ సిటీ గడువు ముగుస్తున్నందున అప్పటిలోగా ఈ పనులన్నీ పూర్తి చేయా



లని కమిషనర్ అన్నారు.అనంతరం వరం గల్ పరిధి కరీమాబాద్ శాంతినగర్ ప్రాం తంలో గల గ్రేవ్ యార్డ్ లో నిర్మించిన సి సి రోడ్డు టాయిలెట్స్ , బర్నింగ్ ప్లాట్ ఫాం ను కమిషనర్ పరిశీలించారు.అంతకు ముందు శాయంపేట టెంపుల్ ట్రీ విల్లాస్ ప్రాంతం లో అవెన్యూ ప్లాంటేషన్ పరిశీ లించి మీడియన్ లో స్క్వేర్ మీటర్ కు ఎన్ని మొక్కలు నాటారో కొలతలు వేసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సత్యనారాయణ సి హెచ్ ఓ రమేష్ ఈఈ సంతోష్ బాబు డి ఈ లు రవి కిరణ్ రంగారావు సారంగం ఏ ఈ సౌజన్య స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి తది తరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

**బాల్య వివాహ ముక్త్ భారత్ వంద రోజుల క్యాంపెయిన్ లో భాగంగా బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు, బాల్య వివాహ మక్త్ భారత్ వంద రోజుల క్యాంపెయిన్ లో భాగంగా గురువారం రోజున బాల్య వివా హాల నిర్మూలన, బాల్య వివాహ నిరోధక చట్టం - 2006 పై జిల్లా బాలల పరిరక్షణ విభాగం (మిషన్ వాత్సల్య) షేర్ స్వచ్ఛంద సంస్థ, చైల్డ్ హెల్ప్ లైన్ - 1098 సమన్వయంతో అవగాహన కార్యక్రమం న్యూ శాయంపేటలోని మెలిటా చారిటబుల్ ట్రస్ట్ ఆవరణలో బిషప్ రెవరెండ్ కే మార్టిన్ లూథర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా హాజరైన జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ ముక్కు పచ్చలారని ఆడపిల్లలకు మూడు ముళ్ళతో భవిష్యత్ నాశనం చేయవద్దని, చదువు, క్రీడలు, సాంస్కృతిక రంగాలలో రాణించుటకు కృషి చేయాలని, అందుకు తగినట్లుగా ప్రభుత్వం కస్తూర్బా గాంధి బాలికా విద్యాలయాలు, సంక్షేమ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసాయని వారు ఏ రంగమైతే కోరుకుంటారో ఆ రంగంలో అభివృద్ధి చెందుటకు తల్లి తండ్రులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.పద్దెనిమిది సం వత్సరాల లోపు బాలికలకు వివాహం చేయడం బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం నేరమని, అందుకు సహ కరించిన వారు చట్టం ప్రకారం శిక్షార్హులని అన్నారు.బిషప్ రెవరెండ్ కే మార్టిన్ లూథర్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన కోసం స్థానిక ప్రీస్ట్ లతో అనేక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, గ్రామీణ ప్రాంతాలలోని ప్రీస్ట్ లు, ఇవాం జెలిస్టుల సహరంతో బాల్య వివాహ నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని అయితే వయసు ధృవీకరణకు చాలా మంది ఆధారు కార్డు తీసుకువస్తే నిరాక రించి, పుట్టిన తేది సర్టిఫికెట్ మాత్రం సంబంధిత జనన మరణ అధికారి, లేదా సంబంధిత పాఠశాల హెడ్ మాస్టర్




ఇచ్చిన వాటిని మాత్రమే పరిగణలోకి తీసు కొని వివాహాలు చేస్తున్నామని అన్నా రు.షేర్ స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ టి శిరీష మాట్లాడుతూ హనుమ కొండ జిల్లాలోని అన్ని మండలాల్లో అవ గాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, పురోహి తులు, పాస్టర్లు, ఖాజిలు మత పెద్దలతో కలిసి బాల్య వివాహాల నిర్మూలన కోసం కృషి చేస్తున్నామని అన్నారు.చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్ మాట్లాడుతూ బాల్య వివాహ సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ 1098 కు కాల్ చేయా లని, సమాచారం అందించిన వారి వివ రాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అన్నారు.సోషల్ వర్కర్ ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ విషయంలో ప్రతి ఒక్కరు సహకరిస్తే బాల్య వివాహ రహిత జిల్లాగా మార్పు సాధ్యమని అన్నారు.కార్యక్రమంలో హనుమకొండ షేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు బి జ్ఞానేశ్వరి,బి జమున,ఈ చామంతి, బి జగన్ మరియు స్థానిక వివిధ ప్రాంతాల ప్రీస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడత గ్రామ పంచాయతీ నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలి ఎన్నికల విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి రఘునాథపాలెంలో ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 27:**

ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శ కంగా విధులు కట్టుదిట్టంగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం నుండి మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామి నేషన్ స్వీకరణ మొదలైంది. రఘునా థపా లెం గ్రామ పంచాయతీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన చింతగుర్తి, గణేశ్వరం, రఘునాథపాలెం గ్రామాల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. దాఖలు చేసే నామినేషన్ ప్రతాలను పరిశీలించారు. ఎన్నికల విధు లు, బాధ్యతల పట్ల సంబంధిత అధికారు లకు పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ అనుదీప్ దురి శెట్టి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే ఎన్నికలకు సంబంధించి నామి నేషన్ స్వీకరణ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, ఏలాంటి లోటు పాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తర్వాత పోటీ అభ్యర్థుల ప్రకటన, వారికి గుర్తుల కేటా యింపు తదితర అంశాలపై పూర్తి భాధ్య తతో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలోని 7 మండలాలలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో 192 సర్పంచ్, 1740 వార్డు సభ్యుల స్థానాలకు గురువారం నుండి ఈనెల 29 శనివారం వరకు ఉదయం గం.10-30 నిమిషాల నుండి సాయంత్రం 5.00 గంటలకు వరకు కేటాయించిన కేంద్రాలలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరి స్తారని అన్నారు. మొదటి విడుతలో 3వేల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, ఎన్ని కల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహి ంచేం దుకు కట్టుదిట్టమైన ఏర్పాటు చేశామని



కలెక్టర్ వివరించారు. ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎన్నికల నిర్వహణలో సం పూర్ణ మద్దతు ఎన్నికల సిబ్బందికి అంది ంచాలని, ప్రతి గ్రామంలో ఎన్నికల నిర్వ హణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసు కోవాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన మేర అధికారులు, సిబ్బంది, పోలీసు సుమారు 8వేల మంది నియామకం పూర్తి చేశామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలు, ఓటర్ జాబితా వివరాలు సంబంధిత పోటీ చేసే అభ్యర్థులకు సమాచారం అందిస్తా మని అన్నారు. నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ర్యాలీ, ప్రచా రాలు అనుమతి లేవని, ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ వెంట రఘునాథపాలెం మండల తహసీల్దారు శ్వేత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 46 తో ప్రభుత్వం జరుపుతున్న ఎన్నికలను నిలుపుదలకై జీవో 46 రద్దుకై ధర్నా

**హైద్రాబాద్ ట్యాంక్ బండ్ భారత రత్న అంబేద్కర్ విగ్రహం ముందు విద్యార్థుల ధర్నా జీవో 46 ను రద్దుచేయాలని హైద్రాబాద్ ధర్నాలో పాల్గొన్న బీసీ జేఏసీ నేతలు ఆర్.కృష్ణయ్య కొండ దేవయ్య, పొలాస నరేందర్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





రాష్ట్ర ప్రభుత్వం 46 జీవోతో పంచాయతీ ఎన్నికలు నిర్వహించడం వల్ల బీసీ రిజర్వేషన్ల అమల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని,జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు బీసీలకు దక్కడం లేదని,46 జీవోతో జరుపుతున్న పంచాయతీ ఎన్నికలను ఆపాలని,జీవో 46 ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ రోజు హైద్రాబాద్ లోని ట్యాంక్ బండ్ చౌరస్తా లో గల భారత రత్న,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు విధ్యార్థులు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు ఇట్టి ధర్నాలో రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య, బీసీ జేఏసీ కన్వీనర్ కొండ దేవయ్య,బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర నేతలు పొలాస నరేందర్, పొలాస వాసు,కె.వి.మహేందర్ లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి విధ్యార్థులు చేపట్టిన దర్నాలో పాల్గొన్నారు. రాజ్యాంగ బద్ధంగా చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకనే స్థానిక ఎన్నికలు జరిపిస్తామని మాట ఇచ్చి సిఎం రేవంత్ మాట తప్పారని,పార్టీ గుర్తులు,బి ఫారాలు లేని సర్పంచ్,వార్డ్ మెంబర్ల ఎన్నికలకు పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామండం విడ్డూరంగా ఉందని అర్.కృష్ణయ్య అన్నారు.బీసీలకు ఇస్తానన్న 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలయ్యేవరకు బీసీ ఉద్యమం ఆపేది లేదని అన్నారు.

# కంట్రోల్ రూమ్ తనిఖీ చేసిన ఎన్నికల సాధారణ పరిశీలకులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్, మీడియా సెంటర్ ను గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా జిల్లాకు కేటాయించిన సాధారణ పరిశీలకులు రవి కుమార్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్, మీడియా సెంటర్ ను పరిశీలించి, ఇప్పటి వరకు ఎన్ని ఫిర్యాదులు వచ్చాయో ఆరా తీశారు. అన్ని వివరాలు రికార్డులో రాయాలని, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు భారతి, ప్రకాష్, డీపీఆర్ఓ లక్ష్మణ్ కుమార్, కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ సిబ్బంది ఉన్నారు.




# కరాటే ఆత్మరక్షణకు ఒక ఆయుధంలా పనిచేస్తుంది

**రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించిన ఉజ్వల స్కూల్ విద్యార్థి ఉజ్వల హై స్కూల్ కరస్పాండెంట్ అరుణాద్రి**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఆత్మరక్షణకు కరాటే ఒక ఆయుధంలా పనిచేస్తుందని ఉజ్వల హై స్కూల్ కరస్పాండెంట్ అరుణాద్రి అన్నారు వేములవాడ పట్టణంలోని ఉజ్వల హై స్కూల్ లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు.. పెద్దపల్లి లో జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే కుంగ్ ఫు పోటీలలో ఉజ్వల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం. శివ చరణ్ సిల్వర్ మెడల్ సాధించాడు. సందర్భంగా పాఠశాలలో అభినందన సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థి శివ చరణ్ కు సిల్వర్ మెడల్ ను పాఠశాల కరస్పాండెంట్ అరుణాద్రి, ప్రధానోపాధ్యాయులు పంజాల వెంకటేశ్వర్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు ఇతర రంగాలలో కూడా రాణించాలని అన్నారు. ప్రతి విద్యార్థి శివ చరణ్ ను ఆదర్శంగా తీసుకొని క్రీడలలో, కళా రంగాలలో తమ ప్రతిభ కనబరచాలని అన్నారు. బాలికలు కూడా కరాటే శిక్షణ తీసుకోవాలని వారికి కరాటే ఆత్మ రక్షణ కు ఒక ఆయుధంలా పనిచేస్తుందని సూచించారు. అనంతరం టీచర్స్ డే రోజున ఉపాధ్యాయులుగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వాసవి కాలనీ వాసులు ఆధ్వర్యంలో

**వైశ్య సంఘం మండల అధ్యక్షునికి ఘనంగా సన్మానం**

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

ఎల్లారెడ్డి లోని వాసవి కాలనీ వాసుల ఆధ్వర్యంలో మండల వైశ్య సంఘం నూతన అధ్యక్షుడు సిద్ధి శ్రీధర్ గుప్తకు ఘనంగా సన్మానం చేసిన కాలనీవాసులు. ఈ కార్యక్రమంలో పలువురు వైశ్య నాయకులు పలువురు ఇతరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# 24వ డివిజన్ లోఇంటింటి ప్రచారం

## బిజెపి డివిజన్ఇంచార్జ్ఊగిలే సుధాకర్ పటేల్

డివిజన్ లో ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలు అమలు కానందున ప్రజలకు తెలియజేసిన సుధాకర్ ఎన్నో పోరాటాల తర్వాత ఎన్నో ఆకాంక్షల నడుమ సకల జనులు కొట్లాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం టిఆర్ఎస్ కాంగ్రెస్ పాలనలో ఆగమైంది సుమారు 10 ఏళ్లు కెసిఆర్ పాలనలో ప్రజలు విసిగిపోయారు ఆ తర్వాత మార్పు రావాలంటూ 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితిని మరింత దిగజార్చింది రాష్ట్రాన్ని ముందుకు నడిపించకపోగా వెనుకకు నడిపిస్తుంది హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా రెండేళ్లుగా ప్రజలను గోసపెడుతున్నది ఈ రెండు పార్టీల తీరును పరిశీలిస్తే టిఆర్ఎస్ కాంగ్రెస్ ఒకటే అని తేలిపోయింది తెలంగాణ ప్రజలకు మోసం చేసిన ఈ రెండు పార్టీలకు ఒకేసారి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది.రెండు పార్టీల బండారాన్ని బయటపెట్టడానికి మన భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించింది.



# ప్రభుత్వ ఉద్యోగి కనపర్తి రమేష్ ఉద్యోగ విరమణ

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లిలో కనపర్తి రమేష్ ఉద్యోగ విరమణ సమావేశానికి హాజరైన జిల్లా విద్యాధికారి శ్రీరామ్ మొండయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకి మార్గదర్శకులు. వారి యొక్క క్రమశిక్షణ పట్టుదల అంకితభావం పిల్లలపై చాలా ప్రభావాన్ని చూపిస్తుంది అని అన్నారు. కనపర్తి రమేష్ ఆంగ్ల ఉపాధ్యాయులుగా అనేకమందిని ఆంగ్లంలో నిష్ణాతులుగా చేస్తూ వారి జీవితాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. అలాగే వారి చేతిరాతతో అనేక మందిని మంత్రముగ్ధులను చేశారు ఉద్యోగంలో పదవి విరమణ అనేది కంపల్సరీ కాబట్టి వారు పదవి విరమణ చేసినప్పటికీ వారి సేవలు అవసరమైన వారికి అవసరమైనప్పుడు అందిస్తూ ఉంటారని, ఉండాలని ఆశించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కురి శ్రీనివాస్, జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ జయపాల్ రెడ్డి , డి సి బి చైర్మన్ భగవంతయ్య, కొత్తపల్లి మండల విద్యాధికారి తుమ్మఆనందం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్నం రమేష్ , పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షులు సువర్ణ మరియు పాఠశాల శ్రేయోభిలాషులు భోగ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రముఖ వ్యాపారవేత్త ఓరవిట్టల్ ఆధ్వర్యంలో

## సిద్ది శ్రీధర్ కు ఘనంగా సన్మానం

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

ఎల్లారెడ్డి వైశ్య సంఘం నూతన అధ్యక్షుడు సిద్ది శ్రీధర్ గుప్తాకు అభినందనల వెల్లువ కొనసాగుతుంది. ప్రముఖ వ్యాపారవేత్త ఓరా విట్టల్ గుప్తా ఆధ్వర్యంలో సిద్ది శ్రీధర్ గుప్తాకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల వైశ్య సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ఓర విట్టల్ గుప్తా, అశోక అప్పా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్, లింగంపేట్ వైశ్య సంఘం అధ్యక్షుడు చింతల రాజు గుప్తా, వేణు, శ్రావణ్, పాల్గొన్నారు.



# మర్యాదపూర్వక భేటీతో నూతన సహకారానికి అంకురార్పణ!

## డాక్టర్ పైడి ఎల్లారెడ్డి, నార్కోటిక్ డీసీపీ పద్మజ స్నేహపూర్వక కలయిక.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

రాష్ట్రంలో అత్యంత కీలకమైన విభాగాలలో ఒకటైన నార్కోటిక్ విభాగానికి సారథ్యం వహిస్తున్న డీసీపీ పద్మజ ని, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. వారిద్దరి మధ్య ఉన్న పాత పరిచయాల పటిష్టమైన పునాదిపై ఈ సమావేశం జరిగింది. ఈ కలయిక కేవలం ఒక సాధారణ భేటీ కాకుండా, భవిష్యత్తులో ప్రజలకు మరింత మేలు చేసే సహకారం మరియు పరస్పర సంబంధాలకు వేదికగా నిలిచింది.పరస్పర గౌరవం, స్నేహపూర్వక చర్చపోలీస్ ఉన్నతాధికారిణి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశం అత్యంత శాంతియుత, ఆప్యాయ వాతావరణంలో జరిగింది. డాక్టర్ ఎల్లారెడ్డి మరియు డీసీపీ పద్మజ మొదట పరస్పర అభివాదాలు తెలుపుకున్నారు. ఒకరి వృత్తిపరమైన కృషిని మరొకరు అభినందించుకున్నారు.ఈ సందర్భంగా, సమాజంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు, ముఖ్యంగా యువత భవిష్యత్తుపై మరియు వ్యవస్థలో వారి పాత్రపై క్లుప్తంగా చర్చించారు. భవిష్యత్తులో వారు ఏయే రంగాల్లో పరస్పరం సహకరించుకోవచ్చు, ప్రజా శ్రేయస్సు కోసం ఏ విధంగా పనిచేయవచ్చు అనే అంశాలపై స్నేహపూర్వక మరియు ఫలవంతమైన చర్చ జరిగింది.



# ఆరోగ్య మహిళ వైద్య శిబిర ప్రారంభోత్సవం





## ముఖ్య అతిథులుగా పమేలా సత్పతి జిల్లా కలెక్టర్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కరీంనగర్ టీఎన్జీవోల సంఘ భవనంలో, తెలంగాణ ఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక ఆరోగ్య మహిళా కార్యక్రమం ఈరోజు నిర్వహించబడిందికార్యక్రమాన్ని కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి ప్రారంభించారు. కార్యక్రమంలో అపోలో రీచ్ ఆసుపత్రి, డిస్టిక్ మెడికల్ హెల్త్ డిపార్ట్మెంట్, వాసన్ ఐ కేర్ వారి సౌజన్యంతో, తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి సారద్యంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు మరియు ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎన్జీవోల సంఘం చేపట్టిన ఈ సామాజిక కార్యక్రమానికి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాప్రయోజన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఆరోగ్య శిబిరంలో 300 మంది అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు మరియు ఇతర ఉద్యోగులు పాల్గొని రక్తపోటు, షుగర్, కంటి పరీక్షలు తదితర వైద్య సేవలు పొందారు. తెలంగాణ ఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ“మహిళ ఆరోగ్యమే మహాభాగ్యం. మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం, కుటుంబం ఆరోగ్యంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుందిఅని ముఖ్యంగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి చిరు ఉద్యోగులైనటువంటి అంగన్వాడీ హెల్ప ర్లకు మరియు టీచర్లకు సంబంధించి ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని నిర్వహిం చేందుకు గాను మీ సహాయ సహకార మందించినందుకు గాను జిల్లా కలెక్టర్ కి తెలంగాణ ఎన్జీవోల సంఘం సదా కృతజ్ఞతగా ఉంటుందని అదేవిధంగా సహకార అందించినటువంటి డిఎంహెచ్వో కి వారి సిబ్బందికి మరియు అపోలో రీచ్ ఆసుపత్రి సిబ్బందికి వాసన్ ఐ కేర్ ఆస్పత్రి సిబ్బందికి .కార్యక్రమానికి విచ్చేసిన ఉద్యోగులందరికీ మరియు సహకరించిన వైద్య సంస్థలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగేం లక్షణ్ రావు గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి జిల్లా సహాధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి డిఎంహెచ్వో వెంకటరమణ ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాశ్రీ, సనా నజవేరియా పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ మహిళా జేఏసీ నాయకులు ఇరుమల్ల శారద, సునీత, సరిత, విజయలక్ష్మి, లలితమేరీ, రమణ స్వరూపా లక్ష్మీ బాగ్యలక్ష్మి ఉర్మిళ అస్గర్ అలీ వాస్తవి గౌడ్ కోమ్మెర శ్రీనివాస్ రెడ్డి లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ఏవైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే

## సుతారి లక్ష్మన్ బాబు, మంధేన వెంకటేష్

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

జిల్లాలో ప్రతి నియోజకవర్గం నుండి రాష్ట్ర రాజధాని వరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన రెండు సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజలలో విశేష ఆదరణ పొందింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ సందర్భాల్లో విమర్శకుల ప్రశంసలను కూడా పొందారు.మొన్న జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలుపు రాష్ట్ర ప్రభుత్వం పట్ల ప్రజల అభిమానానికి నిదర్శనం అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్గా పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.పెద్దపల్లి జిల్లాలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పనిచేస్తున్నారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. గత ముప్పై ఏళ్లుగా ఎమ్మెల్యే లేని లోటును భర్తీ చేస్తూ రోడ్లు, డ్రైనేజీ, విద్య, వైద్యం, ఉద్యోగ అవకాశాలు విస్తృతం చేయడం, సంక్షేమ పథకాలతో సమాంతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజల మన్నన పొందుతున్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏవైనా గెలుపు కాంగ్రెస్ పార్టీకి చెందినదే. గత పది సంవత్సరాలలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేసింది. ఎన్నికల్లో





హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఉద్యమ కారులు, విద్యార్థులు, యువత, కార్మికులు, కర్షకులు, రైతులు, దళితులు, బీసీలు ఇలా అనేకవర్గాలకు ఇబ్బందులు కలిగించడంతో ప్రజా విశ్వాసం కోల్పోయింది. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రతి పక్షం చేస్తున్న విమర్శలు ప్రజలను ప్రభావితం చేయడం లేదు. రాష్ట్రంలో ప్రజా పాలన అమలు అవుతూ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పట్ల అభిమానాన్ని చూపుతున్నారు వారు వ్యాఖ్యానించారు.

# కృషి విజ్ఞాన కేంద్రం సేవలు ప్రశంసనీయం

## బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

వ్యవసాయ పరిశోధనా ఫలాలు స్థానిక రైతుల పొలాలలో ఆచరించే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్న జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం సేవలు ప్రశంసనీయమని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి శ్లాఘించారు రైతు నాయకులు కృష్ణారెడ్డి చొప్పదండి మండల రైతులతో కలిసి జమ్మికుంట లోని ప్రకాశం కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి కేంద్రం నిర్వహిస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కెవికె శాస్త్రవేత్తలు తాము పండిస్తున్న పలు పురాతన దేశీయ వరి వంగడాలను,జీవ వనరుల కేంద్రం చూపించారు.గడిచిన సంవత్సరం నుండి 1483 మంది రైతుల పొలాలలో సహజ వ్యవసాయం ఆచరింప చేస్తున్నామని రానున్న 2సంవత్సరాలలో కెవికె పరిధిలో పదివేల ఎకరాలలో సుమారు 6000 మంది రైతులతో ఎరువులు పురుగు మందులు లేకుండా పెట్టుబడి ఖర్చులు తగ్గిస్తూ రైతుల ఆదాయాన్ని వినియోగదారుల ఆరోగ్యాన్ని పెంచే విధంగా సహజ సిద్ధ వ్యవసాయాన్ని ఆచరించేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నట్టు ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు కృష్ణారెడ్డి బృందానికి వివరించారు. రసాయన ఆధారిత గ్రోత్ ప్రమోటర్లకు బదులుగా సహజ సిద్ధమైన చేపల వ్యర్థాలు మరియు మజ్జిగ తో బెల్లం కలగలిపి సహజమైన గ్రోత్ ప్రమోటర్ రూపొందించి ఉపయోగిస్తున్నట్లు క్షేత్ర స్థాయిలో అవి మంచి ఫలితాలు ఇస్తున్నట్టు శాస్త్రవేత్తలు ఈ సందర్భంగా తెలియజేశారు. గోమూత్రం సులభంగా సేకరించేలా కెవికె ఆవరణలో నిర్మించిన పశువుల షెడ్డులో ఆవు మూత్రం ట్యాంక్ లోకి వెళ్లేలా అతి తక్కువ ఖర్చుతో నిర్మించిన ట్యాంకును శాస్త్రవేత్తలు ఈ సందర్భంగా రైతులకు చూపించారు. ఈ విధంగా సేకరించిన అవు మూత్రాన్ని గ్రోత్ ప్రమోటర్ల లోనూ మరో వైపు సహజ కీటక నాశిని గాను కేవికే ప్రయోగాల్లో విజయవంతంగా వినియోగిస్తున్నారు.ప్రతి సంవత్సరం రైతులకు, వ్యవసాయ విస్తరణ అధికారులకు, వ్యవసాయ సిబ్బందికి శిక్షణ ఇస్తూ వ్యవసాయం లోని సమర్థ యాజమాన్య పద్ధతులు పాటించేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని సీనియర్ శాస్త్రవేత్త వేంప్కటేశ్వర రావు రైతు బృందానికి తెలియచేసారు.కే వి కె పరిధిలోని అనేక మంది రైతులు వివిధ జాతీయ అవార్డులు గెలుచుకోవడం పట్ల సింగిరెడ్డి కృష్ణారెడ్డి కేవీకే శాస్త్రవేత్తలను అభినందించారు. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేంద్ర వ్యవసాయ బడ్జెట్ ను ఆరు రెట్లు పెంచిందని, రైతు ఆదాయాన్ని పెంచే విధంగా వ్యవసాయ విధానాలు రూపొందిస్తున్నదని, పంట సేకరణ ధరలు రెట్టింపు చేసిందని, అంతర్జాతీయ మార్కెట్లో ఎరువుల ధరలు పెరిగినప్పటికీ ఆ భారం రైతు పై పడకుండా ఎరువుల సబ్సిడీ మూడింతలు పెంచిందని ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రసాయన రహిత సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నదని రైతులు కూడా కే వి కే సేవలు వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కేవీకే మత్స్య విభాగం శాస్త్ర వేత్త జి. ప్రభాకర్, ప్రొగ్రాం అసిస్టెంట్ కే. సుప్రజ, ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు కోర్డినేటర్ కుమార్ యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మిరెడ్డి, రైతులు మొగిలి మహేష్, రాపల్లి శ్రీనివాస్, గుండె వెంకటేష్, కాయిత సాయి తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల శ్రీవారి సేవలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం వేకువజామున వారి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ప్రభుత్వ విప్ కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలంతా పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని,ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలు,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగాలని అ ఏడుకొండల వెంకటేశ్వర స్వామి వారిని వేడుకున్నారు

## అన్నప్రసాద కార్యక్రమానికి 1,01,118/- రూపాయల విరాళం అందజేసిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి పట్టణంలో గురువారం టిపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో, 36వ మండల పూజ మహోత్సవం అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప స్వాములు బిక్ష నిర్వహిస్తున్న సందర్భంగా మహా కుంభాభిషేక విశేష అన్న ప్రసాద ధాతగా టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అక్షరాల 1,01,118/- రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప కమిటీ అధ్యక్షులు, నస్కంటి శ్రీనివాస్, పేపర్ శ్రీనివాస్, మానస రాజేందర్, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు భూమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్,మామిళ్ల అంజయ్య, నిమ్మ విజయ్ రెడ్డి,పంపరి శ్రీనివాస్, జూలూరు సుధాకర్, సాయిబాబా, సలీం,గడ్డమీది మహేష్, మామిళ్ళ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ల పై చిత్త శుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం

**బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల మొండి వైఖరి వీడాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ డిమాండ్ చేశారు. గురువారం కరీంనగర్ లోని రాంనగర్ లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యతిదిగా పాల్గొన్న ఎన్నం ప్రకాష్ మాట్లాడుతూ బీసీల పట్ల ప్రభుత్వాలు కపట ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు బీసీ లకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ఎన్నికల డిక్లరేషన్ లో హామీ ఇచ్చారు. కానీ ప్రభుత్వం చేపట్టిన తర్వాత జిఓ 9 తీసుకువచ్చి దానినీ రద్దు చేసి జిఓ 46 తీసుకువచ్చి ఎన్నికలు నిర్వహించడం బీసీలకు నమ్మక ద్రోహం చేయడమే అని అన్నారు. బీసీలు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కావాలని ఎన్ని పోరాటాలు చేసిన ఈ ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించి చట్ట బద్దత కల్పించాలని ప్రభుత్వం ను డిమాండ్ చేస్తున్నాం. అగ్రవర్ణ పేదలకు ఇచ్చే రిజర్వేషన్లకు అడ్డురాని సుప్రీం కోర్టు నిబంధన బీసీలకు మాత్రం అడ్డు రావడం శోచనీయమని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసాకనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రగల్భాలు పలికిన పార్టీ ఇప్పుడేమో పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని నోటిఫికేషన్ విడుదల చేయడం నమ్మిన బీసీలను నిండా ముంచడమే అని ఇంకా బీసీలకు నమ్మక ద్రోహం చేయడమే అని అన్నారు. ప్రభు త్వం లో ఉన్న బీసీ మంత్రు లకు, అధ్యక్షునికి బీసీల పట్ల ఉన్న చిత్త శుద్ధికి నిదర్శనం అని ఎన్నం ప్రకాష్ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయని పక్షంలో బీసీలు అందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఓటు వేసి బీసీల సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంద వెంకన్న, జిల్లా కార్యదర్శి ఎన్నం వామన్, ప్రచార కార్యదర్శి పర్వతం మల్లేశం, యువజన సంఘం అధ్యక్షుడు మదాసు సంజీవ్, బీసీ సంఘాల నాయకులు తిలన్ గౌడ్, వెంకటేష్, మారుతి, శ్రీనివాస్, మాధవ్, రాజారాం యాదవ్, పురుషోత్తం, ఆశిష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# అవినీతిపరుల ఆరోపణలు పట్టించుకోవద్దు

**సిటీ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైద్యుల అంజన్ కుమార్**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

బిఆర్ఎస్ నేతలు చల్లా హరిశంకర్ పత్రికా విలేకరుల సమావేశం ద్వారా కాంగ్రెస్ పార్టీ పై కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని, మరియు మాజీ మేయర్ బిజెపి నేత వై సునీల్ రావు ప్రజా పాలన పట్ల ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ చేపడుతున్న సంతకాల సేకరణను ప్రజలు విశ్వసించరని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ పేర్కొన్నారు. నగరంలోని నివాసంలో మీడియాను ఉద్దేశించి వీడియో సందేశం ద్వారా అంజన్ కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు మున్సిపల్ కార్పొరేషన్ ను ఏలిన బిఆర్ఎస్ పాలకవర్గం చేసిన అప్పు మున్సిపల్ చెత్తకు మించిన దానిలా ఉంది, బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం మున్సిపల్ కార్పొరేషన్ లో మేయర్ స్థానం కైవసం చేసుకున్న తర్వాత 2015 నుండి 2017 వ సంవత్సర కాలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కరీంనగర్ కార్పొరేషన్ కు సంవత్సరానికి 100 కోట్ల చొప్పున 300 కోట్లు ఇస్తున్నామని జీవో విడుదల చేసిన తర్వాత టెండర్ల ద్వారా చేపట్టిన పనుల్లో కొన్నిటికి మాత్రమే బిల్లులు ఎందుకు ఇచ్చినారు మిగతా వాటిని ఎందుకు పెండింగ్లో పెట్టినారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అప్పుల్లో కూరుకుపోయిందో గత బిఆర్ఎస్ పాలకవర్గంలో సభ్యులైన చల్లా హరిశంకర్ కి ఆ పార్టీ నేతలకు పూర్తి అవగాహన ఉంది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని 2018లో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ కమిషన్ల కోసం అభివృద్ధి పనుల పేరమీద మళ్లీ 193 కోట్లు విడుదల చేసి ప్రారంభించిన పనులు 2023 కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే నాటికి పూర్తి చేకపోవడం, బిల్లులు రాక పోవడంతో కాంట్రాక్టర్లు పనులను మధ్యలో వదిలి వేయడం జరిగింది ఇది వాస్తవం కాదా దీనిపై బహిరంగ చర్చకు బిఆర్ఎస్ నేతలు సిద్ధమా అని సవాల్ విసురుతున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం పురోగతి సాధిస్తుంటే బిఆర్ఎస్ నేతలు ఏ విధంగా విమర్శలు చేస్తున్నారని ప్రశ్నిస్తున్నాం. మంచినీటి సరఫరా పై బిఆర్ఎస్ నేతలు చేసిన విమర్శల్లో వాస్తవం లేదు, వీటిపై చర్చించేందుకు మేము సిద్ధం. లో లెవెల్ జోన్ పరిధిలోని కరీంనగర్ పట్టణంలో ప్రతిరోజు మంచినీటి సరఫరా కొనసాగుతుంది, విలీన గ్రామాల్లో హై లెవెల్ జోన్ లోని పలు ప్రాంతాల్లో సమయాభావం వల్ల ఏర్పడిన సాంకేతిక ఇబ్బందులతో డే బై డే నీటి సరఫరా కొనసాగుతుంది. ప్రతి వేసవికాలంలో మానేరు డ్యాములో డెడ్ లెవెల్ స్టోరేజ్ కి నీటి స్థాయి పడిపోయినప్పుడు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ కార్పొరేషన్ పరిధిలో డే బై డే నీటి సరఫరా కొనసాగుతుంది, ఇది గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా జరిగిన విషయం వాస్తవం కాదా..?వీధి దీపాల విష యంలో గత ప్రభుత్వం రాష్ట్ర మంతటా ఎల్ఈడీ లైట్లు అమర్చే విధానంలో భాగంగా బొంబాయికి చెందిన ఒక ప్రైవేట్ కంపెనీకి టెండర్ల ద్వారా లీజుకి ఇవ్వడం కరీంన గర్ కార్పొరేషన్ పరిధిలో ఆ వ్యవస్థ కొనసాగినప్పటికీ లీజు పూర్తయిన తర్వాత చేపట్టవ లసిన కార్యచరణ గురించి గత పాలకులు ఎలాంటి పత్రాలు కానీ అగ్రి మెంట్లు గానీ రాయ లేదు, ప్రస్తుతం ఎల్ఈడీ లైట్లు పోయిన చోట కొత్త లైట్లు అమర్చే పనులు జరుగుతున్నాయి టెండర్ల ప్రక్రియ కొనసాగుతుంది. పెద్ద ఎత్తున అవినీతి కుంభకోణాలు చేసినారు లేని గుట్టలను సృష్టించి వాటిని తొలగించి నట్లుగా లక్షల రూపాయలు కాజేసినారు ఆ లావాదేవీలకు సంబంధించిన ఎంబి బుక్కులను మాయం చేసినారు, కరీంనగర్ నగరపాలక సంస్థను పూర్తి అవినీతిమయం చేసి దీనిపై చర్చించకుండా ప్రభుత్వంపై నిందలు వేసే పని పెట్టుకున్న బిఆర్ఎస్ నేతలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదు. మాజీ మేయర్ అవినీతి ఆరోపణలను ఎదుర్కొన్న బిజెపి నేత సునీల్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న హామీలపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ సంతకాల సేకరణ చేపట్టడం సిగ్గుచేటు. బిఆర్ఎస్ పాలనలో అవినీతిమయమైన మున్సిపల్ కార్పొరేషన్ లో ఆ పార్టీకి ప్రజలు ఓటు వేయాలని ఉద్దేశంతో తన అవినీతిని కపిపుచ్చుకోవడానికి దోచుకున్న సొమ్మును దాచుకో వడానికి బిజెపి లోకి చేరిన సునీల్ రావు స్మార్ట్ సిటీ అభివృద్ధికి నిధులు కేటాయించింది కేసీఆర్ అని, బండి సంజయ్ ఒక్క రూపాయి తెచ్చింది లేదని ఒకసారి, అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం ద్వారా జరిగిందని మరొకసారి ఈ విధంగా రెండు నాలుకల ధోరణిని అవలంబిస్తూ ప్రజల వద్ద నమ్మకం కోల్పోయారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినటువంటి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి అమలు చేసిన హామీల గురించి చర్చించడానికి మేము సిద్ధం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలపై చర్చించేందుకు మీరు సిద్ధమా అని ప్రశ్నిస్తున్నాం.





# ఉద్యమ కారుల కళాకారుల సమస్యలను వెంటనే పరిష్కరించండి

**రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం నకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరిగిన అన్ని రాజకీయ పార్టీల ప్రజా సంఘాల ప్రతినిధుల సమావేశంలో ఉద్యమ కళ కారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ ఉద్యమకారుల కళాకారుల సమస్యలను వెంటనే తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి రౌండ్ టేబుల్ సమావేశం నందు విజ్ఞప్తి చేస్తున్నాము1) ఉద్యమకారులను కళాకారులను గుర్తించడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులను అందజేయాలి2) ఉద్యమకారుల కళాకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి3) అర్హులైన ఉద్యమకారులకు ఉద్యమ కళాకారులకు 25000 వేల గౌరవ వేతనం అందజేయాలి 4) తెలంగాణ సాంస్కృతిక సారధిలో1000 మంది కళాకారులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలి5) ఉద్యమకారులకు కళాకారులకు ఉచిత బస్సు రైలు సౌకర్యం కల్పించాలి6) అర్హులైన ఉద్యమకారులకు కళాకారులకు 250గజాల స్థలం ఇవ్వాలని కోరుతూ అన్ని రాజకీయ పార్టీల ప్రజా సంఘాల ప్రతినిధులు రౌండ్ టేబుల్ సమావేశంలో కోరుతున్నామని తెలియజేయుచున్నాము ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ముందుగా ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ వెన్నమల్ల వెంకటేష్ కళాబృందం చేత తెలంగాణ జాతీయ గీతం తో ఈ రౌండ్ టేబుల్ సమావేశం ప్రారంభించారు ముఖ్య అతిథులుగా పాల్గొన్న అతిథులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం జస్టిస్ చంద్ర కుమార్ ఓరుగంటి ఆనంద్ మురళీధర్ దేశ్ పాండే గుండు దయానంద్ ప్రజా ఐక్య కూటమి రాష్ట్ర కన్వీనర్దాసు సురేష్ జ్యోతి రెడ్డి గడ్డం సుధాకర్ కొలిపాక భాస్కర్ నాగల సుధాకర్ కుమారస్వామి వెంగళ భాస్కర్ సుల్తాన్ పాల్గొన్న రాజకీయ పార్టీ నాయకులకు ప్రజా సంఘాల నాయకులకు ఉద్యమ కారులకు ఉద్యమ కళాకారులకు అందరికీ కళాకారుల విభాగం పక్షాన రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి కృతజ్ఞతలు తెలియజేశారు.





# హైద్రాబాద్ లో అర్.కృష్ణయ్య బీసీ జేఏసీ చైర్మన్ నివాసంలో బీసీ సంఘ రాష్ట్ర నేతల సమావేశం

**మాట మార్చి 46 జీవోతో పంచాయతీ ఎన్నికలు జరపడాన్ని సమిష్టిగా ఖండించారు 46 జీవోతో పంచాయతీ ఎన్నికల్లో పాత రిజర్వేషన్లు 23 శాతం కాకుండా కేవలం 17 శాతం అమలు జరుగుతుండడం బీసీ రిజర్వేషన్లకు తూట్లు పొడవడమే!**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పంచాయతీ ఎన్నికల జీవో 46 ను తక్షణమే రద్దు చేసి,ఎన్నికలను నిలుపుదల చేసి పార్లమెంట్లో బిల్లుల ఆమోదంకై పోరాడాలిహైద్రాబాద్ విద్యానగర్ లోని అర్.కృష్ణయ్య రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ నివాసంలో వారి ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం నేతలతో కలిసి బీసీ రిజర్వేషన్ల అమల్లో రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి పలుమార్లు,పలు సందర్భాల్లో ప్రస్తావించి,చివరకు మాట తప్పి 46 జీవోతో 42 శాతం పార్టపర రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపుటకు ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, గతంలో బీసీలకు కల్పించిన 23 శాతం రిజర్వేషన్లు కూడా దక్కడం లేదని,కేవలం బీసీలకు 17 శాతం మాత్రమే రిజర్వేషన్లు అందుతున్నాయని సమావేశంలో బీసీ నేతలు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు వెంటనే జీవో 46 ను రద్దు చేయాలని,ఎన్నికలను నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,ఇప్పటికే పలు గ్రామాల్లో,మండలాల్లో,జిల్లాల్లో బీసీ చట్టబద్ధంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరాలని ప్రభు త్వాన్ని సమావేశం డిమాండ్ చేసింది.బీసీ రిజర్వేషన్ల అంశంలో ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకొనే వరకు బీసీ సంఘాలు సమిష్టిగా ఉద్యమాన్ని నిర్వ హిం చాలని, పోరాటం ఆపేది లేదని సమా వేశంలో పాల్గొన్న బీసీ సంఘాల నేతలు, జేఏసీ సంఘాల నేతలు నిర్ణయి ంచారు. సమావేశంలో కొండ దేవయ్య రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం పొలాస నరేందర్ రాష్ట్ర నేత,ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు ఉత్తర తెలం గాణ, పొలాస వాసు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం కార్యదర్శి, ఆర్.వి. మహేందర్ గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.



# రైతుకు న్యాయం జరగడం లేదు

**వైకాపా నాయకులు తోట రామకృష్ణ**

**కొవ్వూరు నీలగిరి వార్తాపదినిది**

తాళ్లపూడి ఎన్డీయే ప్రభుత్వం లో నే రైతుకు మేలు జరుగుతుందన్న నాయకుల మాటలు ప్రచారానికే పరిమితమని, వాస్తవానికి రైతుకు కొత్తగా జరిగిందేమి లేదని పెద్దెవం గ్రామ ఉప సర్పంచ్, జిల్లా వైకాపా నాయకులు తోట రామకృష్ణ ఎన్డీయే కూటమి ప్రభుత్వ చర్యలను విమర్శింశారు. పెద్దెవం రైతు సేవ కేంద్రం వద్ద వరుసగా సుమారు 10 నుండి 15 రోజులుగా మిల్లుకు తొలిన ధాన్యానికి నేటికి డబ్బులు పడలేదని రైతులు ఇక్కట్లు ఎదుర్కొంటున్న విషయాన్ని వెల్లడించారు. టార్గెట్లు లేదని, టార్గెట్ లేకుండా రైతుకు డబ్బులు పడవని చెప్పటం తో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తోట రామకృష్ణ తెలిపారు.



# 30న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై బీసీల ధర్మ యుద్ధభేరి

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్**

**కరీంనగర్ ప్రతినిధి (సతీష్) నీలగిరి వార్త**



తెలంగాణలో బీసీలను రాజకీయంగా భూస్థాపితం చేయాలని అగ్రకుల పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని రాష్ట్రంలో రెడ్ల రాజ్యం నడుస్తుందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆరోపించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన గెజిట్ శాస్త్రీయం గా లేదని ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాటను అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్లడం నమ్మకద్రోహం అని పేర్కొన్నారు బీసీలకు 42% రిజర్వేషన్లు సాధనే లక్ష్యంగా నవంబర్ 30న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తలపెట్టిన బీసీల ధర్మ యుద్ధభేరి నీ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద తలపెట్టినట్లు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు పార్టీ పరంగా బీసీలకు 60 శాతం సీట్లు ఇస్తామని లీకులు ఇస్తున్నారని బీసీల పట్ల చిత్తశుద్ధి నిరూపించుకోవాలంటే సీఎంతో అదే విషయాన్ని ప్రకటన చేయాలన్నారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయడం కోసం అఖిలపక్షంతో ప్రధాని మోదీ వద్దకు వెళ్లి తమ డిమాండ్లు వ్యక్తం చేయాలని అన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో 46 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఉన్న కేంద్ర మంత్రులు మరియు ఎంపీలు డిసెంబర్ లో జరిగే పార్లమెంట్ సమావేశలలో బీసీల 42 శాతం రిజర్వేషన్లను మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారు మాట్లాడాలని కోరారు లేని తరుణంలో డిసెంబర్ 8న జంతర్ మంతర్ వద్ద మహాధర్నా 9వ తేదీన లక్షలాది మందితో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని వారి హెచ్చరించారు..

# భీమేశ్వర స్వామి ఆలయంలో ఎస్పీఎఫ్ సిబ్బంది అదనపు నియామకం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి భద్రతా పరంగా ఎస్పీఎఫ్ సిబ్బందిని అదనంగా నియమించారు. ఇందులోహెడ్ కానిస్టేబుల్ 2 రూకానిస్టేబుల్ 10 మంది సేవలోకి చేరారు కొత్తగా నియమితులైన ఎస్పీఎఫ్ సిబ్బంది ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు ఆయుధ పూజ నిర్వహించారు. అనంతరం మండపంలో ఆలయ అర్చకులు వేదపారాయణం చేస్తూ ఆశీర్వచనాలు అందించారు ఆలయ ఈఓ ఎల్. రమాదేవి సిబ్బందికి శేషవస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సన్నిధిలో విధులు శ్రద్ధగా క్రమశిక్షణగా నిర్వహించాలని భద్రత పటిష్టత ఉండాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ కమాండెంట్ సి.జంగయ్య ఎస్సైలు డి.తిరుపతిరెడ్డి, సిహెచ్.మహేందర్ మరియు ఆలయ పర్యవేక్షకులు రాజేందర్ గొట్టం గిరి పాల్గొన్నారు.

# అంతర్గాం తహాశీల్దార్ కార్యాలయంలో కీలక సమావేశం

**ఎన్నికల క్రమశిక్షణపై స్పష్టమైన సూచనలు**

**అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు నిషేధం**

**అంతర్గాం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్**

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 27 :**

అంతర్గాం మండల తహాశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల ప్రవర్తన,నియమావళి అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తహాశీల్దార్ తూము రవీందర్ పటేల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ. ప్రస్తుతం మండలంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, అన్ని విభాగాల ప్రభుత్వ అధికారులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా అమలు చేయాలి అని సూచించారు.ప్రభుత్వ ఉద్యోగులు క్రమశిక్షణ, నిష్పక్షపాత వైఖరి పాటించాలని తెలిపారు. అభ్యర్థులకు సూచనలు: ఎన్నికలకు సంబంధించిన మీటింగులు, ర్యాలీలు నిర్వహించడానికి ముందుగా అనుమతి తప్పనిసరి.ప్రభుత్వ కార్యాలయాలు, భవనాలు, కమ్యూనిటీ హాల్స్ వంటి ప్రభుత్వ ఆస్తులను వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడరాదునియమావళి ఉల్లంఘిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటాము అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మల్యాల తిరుపతి డిప్యూటీ తహాశీల్దార్, బైరవేణు మాధవ్ ఎంపివోఅలేఖ్య పటేల్ సీడీపీవో రామగుండం ప్రాజెక్ట్,సోగాల శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్, అంతర్గాంరెవెన్యూ సిబ్బంది శ్రీమన్, గుంట రమేష్గ్రామపంచాయతీ కార్యదర్శులు పోలీస్, రెవెన్యూ, పంచాయతీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు - జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (నవంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు రాస్తా రోకోలు నిరసనలు ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు సభలు సమావేశాలు నిర్వహించరదాని నిబంధనలకు విరుద్దిదంగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# ఘనంగా గుమస్తా కాలని లోని ఆలయంలో శ్రీవల్లి, దేవసేనా సమేత సుబ్రహ్మణ్యం కళ్యాణ మహెూత్సవం వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ కాలభైరవ, శ్రీ ఆంజనేయ స్వామి గుమస్తా కాలానిలో గల ఆలయంలో శ్రీవల్లి, దేవసేనా సమేత సుబ్రహ్మణ్యం కళ్యాణ మహెూత్సవం వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో ఎంతో అత్యంత వైభవంగా పెండ్లి కావలసిన యువతి యువకులు, సంతానం కావాల్సిన వారు పూజలో పూజలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలోని గుమస్తా కాలనీలో గల శ్రీ కాలభైరవ స్వామి, శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో పెళ్లి కానీ యువతి యువకుల కొరకు ప్రత్యేక పూజలు సుబ్రహ్మణ్య కళ్యాణ మహెూత్సవం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పూజలో పాల్గొన్న భక్తులు సంవత్సరంలోపు పెళ్లి కానీ యువతి యువకులకు పెళ్లి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మద్దెల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి చిలప్రకాష్, కోశాధికారి భూషణ రాజశేఖర్, పైడి ఆంజనేయులు, కొక్కొండ బాల ప్రసాద్, నంగునూరి సందీప్, బుద్ధ రాజు, గైరా బోయిన సతీష్, రాజవరపు గురుమూర్తి, బచ్చు లింగం, క్యాదరి గణేష్, మోటూరి బైరయ్య కాలనీ మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైస్ మిల్లులను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మార్వో

**కొవ్వూరునీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి రాష్ట్ర ప్రభుత్వం రైతుకు మేలు కలిగేలా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోళ్లు, సంబంధిత పరిస్థితులు, మిల్లులో దిగుమతులు, ముఖ్యన్గా సంచులు కేటాయింపు వంటి విషయాలు ఎలా జరుగుతున్నాయన్న అంశాల పట్ల పరిశీలన నిమిత్తం తాళ్లపూడి మండల తహసీల్దార్ లక్ష్మీ లావణ్య రైస్ మిల్లులు ను గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. పైడిమెట్టలో గల శ్రీ సాయి రైస్ మిల్ ను ఆమె వి.ఆర్.వోలు ఇతర సిబ్బంది తో కలిసి మిల్లు లో పరిశీలించారు. 15వేల క్వింటాల్స్ ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా ఇప్పటికే 10వేల 586 క్వింటాల్స్ ధాన్యం సేకరణ జరిగిందని తహసీల్దార్ పేర్కొన్నారు.



# ఘనంగా వెన్నా హనుమారెడ్డి జన్మదిన వేడుకలు

**మార్కాపురం నవంబర్ 28 నీలగిరి వార్తా ప్రతినిధి**



వైఎస్ఆర్ సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, విహెచ్ ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం మార్కాపురం మండలం దరిమడుగు లోని ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల అధ్యాపకులు, ఆధ్యాపకేతర సిబ్బంది నడుమ ఆయన జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, పలువురు వైకాపా నేతలు, ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధ్యాపకులు ఏర్పాటుచేసిన భారీ కేక్ ను విద్యార్థుల మధ్య కట్ చేశారు. కళాశాలలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని వెన్నా హనుమారెడ్డి ప్రారంభించారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి తర్లుపాడు జెడ్పిటిసి వెన్నా ఇందిరా, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్ బాబు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

మాచారెడ్డి మండలం, సోమవారం పేట్ గ్రామ పంచాయితీ పరిధి లోని నెమలి గుట్ట తాండాలో వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రంలో వరి స్వీకరణ విధానం, తూకాల యంత్రాలు, నిల్వ సౌకర్యాలు, రైతులకు అందిస్తున్న సేవలు, బిల్లుల జారీ , లోడింగ్ వంటి అంశాలను సమీక్షించారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రైతుల సమస్యలను కలెక్టర్ నేరుగా తెలుసుకొని, వెంటనే పరిష్కారం కోసం సంబంధిత శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వరి కొనుగోలు కేంద్రాల పనితీరుపై నిరంతరంగా పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. తనిఖీలో గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సురేందర్, సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వర్లు, డీఎమ్ శ్రీకాంత్, తహసిల్దార్ సరళ, ఎంపీడీవో శ్రీనివాస్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ ఆకస్మిక పరిశీలన

**స్థానిక సంస్థలకు ఎన్నికల దృష్ట్యా జిల్లాలో పకడ్బందీ బందోబస్తు ఏర్పాటుశాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదు ఉల్లంఘనలకు కఠిన చర్యలు తప్పవు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల దృష్ట్యా రామారెడ్డి మండలంలోని రామారెడ్డి, పోసానిపేట్ గ్రామపంచాయతీలు మరియు మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచారెడ్డి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన నామినేషన్ మరియు పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ గారు ఈ రోజు ఆకస్మికంగా పరిశీలించారు. పరిశీలన సందర్భంగా నామినేషన్ కేంద్రాల్లో విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందితో ఎస్పీ ప్రత్యేకంగా మాట్లాడి, ఎన్నికల నియమావళి ప్రకారం నామినేషన్ ప్రక్రియ పూర్తిగా నిష్పక్షపాతంగా, శాంతి యుతంగా జరుగేలా పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛిత పరిస్థితులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు పారదర్శకమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రతి సిబ్బందిపైన ఉందని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలలోశాంతిభద్రతలను కాపాడటంలో ఎలాంటి రాజీ ఉండదు. ఎన్నికల ప్రక్రియను భంగపరచాలని చూస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు." అని స్పష్టం చేశారు. జిల్లాలోని సెన్సిటివ్ గ్రామాలపై



ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రంలో పకడ్బందీ బందోబస్తు, పేట్రో లింగ్, క్విక్ రెస్పాన్స్ టీంలను సిద్ధ ంగా ఉంచినట్లు ఎస్పీ తెలిపారు. అక్రమ డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, అనైతిక ప్రలోభాలు వంటి తప్పిదాలు ఎక్కడైనా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఆకస్మిక పరిశీలనలో కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి ఐపిఎస్, సంబంధిత ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తిదారుల సంస్థ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు డిఆర్డిఏ సెర్ప్ మరియుహిఫర్ ఇంటర్నేషనల్ వారి భాగ్యస్వామ్యంతో రైతు ఉత్పత్తి దారుల సంస్థ సిబ్బందికి సుస్థిరత మరియు వృద్ధి శిక్షణ సమావేశం కొవ్వూరు వెలుగు కార్యాలయంలో గురువారం జరిగింది ఏపీఎంకే నిర్మల కుమారి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి డిఆర్డిఏ పిడి ఎన్ వీవీ ఎస్ మూర్తి డిఆర్డిఏ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్య నాయుడు హాజరయ్యారు.రైతు ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులు గోపాలపురం పెరవలి నల్లజర్ల తాళ్లపూడి చాగల్లు కొవ్వూరు మండలాల నుండి 90 మంది హాజరయ్యారు. హిఫర్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ డిఆర్డిఏ సెర్ప్ వారు రైతు ఉత్పత్తిదారుల సంఘ సభ్యులకు శిక్షణ మార్కెటింగ్ చూపుట కొరకు శిక్షణ ఇచ్చారు. డిఆర్డిఏ పిడి ఎన్ వివిఎస్ మూర్తి మాట్లాడుతూ ఎఫ్ పి ఓ లు కి స్వచ్ఛంద సంస్థ ద్వారా పలు సూచనలు చేస్తారని ఎఫ్ పి ఓ అంటే ఎలా ఉండాలి ఎలాంటి పంటలు పండించాలి పకృతి దెబ్బతిన కుండా ఎలాంటి పంటలు పండించాలి ప్రకృతి వైపరీతాలు తట్టుకునే పంటలు పండించే వారిని ప్రోత్సహించాలి అని వ్యవసాయ అనుబంధ రంగాలు ఉన్నాయి పశు శాఖ శాఖ కోళ్లు పెంపకం చేపల పెంపకం పంటలకు వ్యాల్యూ ఎలా యాడ్ చేయాలి పకృతి వ్యవసాయం ఎలా చేయాలి అని రైతు ఉత్పత్తిదారుల సంఘం



సభ్యులకు కి ప్రభుత్వం వెహికల్స్ కొనుగోలుకి సబ్సిడీ ఇస్తుందని చిన్న చిన్న యూనిట్లు పెట్టుకోడానికి కూడా సబ్సిడీస్తున్నారని తెలియజేశారు.డిఆర్డిఏ డిపిఎమ్స్ హేమంత్ సత్యవేణి , డిపిఎం ఏపీ సీఎం ఎన్ ఎఫ్ బి తాతారావు వ్యవసాయ అధికారి శ్రీనివాస్ అడిషనల్ డీపీఎం వల్లి ఏపీఎంస్ రాజ్ మాణిక్యం రామకృష్ణ శ్యామ్ మంగయ్య అమ్మ ఏ నిర్మల కుమారి ఆదినారాయణ ఎన్జీవోఎం కెనరా బ్యాంక్ మేనేజర్ వెలుగు సీసీలు సిబ్బంది పాల్గొన్నారు.

# కొవ్వూరు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సభ్య సమావేశం



**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : పట్టణంలో సభ్యుల సహకారంతో పారిశుధ్యం మెరుగుదలకు కృషి చేస్తున్నామని కొవ్వూరు మున్సిపల్ ఛైర్పర్సన్ భావన రత్నకుమారి అన్నారు. మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ హాల్ నందు మున్సిపల్ కౌన్సిలర్ సాధారణ సర్వ సభ్య సమావేశం గురువారం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు సభలో అజెండాను ప్రవేశపెట్టారు. కౌన్సిల్ సభ్యులు అజెండాలోని అంశాలను పరిశీలించి ఆమోదాన్ని తెలపారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణంలో సమస్యలను తెలియజేశారు. పట్టణంలో తిరిగి వ్యాపారం చేసుకునే వారు, రోడ్ల పక్కన వ్యాపారుల వద్ద నుంచి ఆసీలు వసూలు చేయొద్దని, ఆ వ్యవస్థను రద్దు చేయాలని కోరారు. పలు వార్డుల్లో వీధి దీపాలు వెలగడంలేదని, మరమ్మత్తులు చేయించాలని, కుక్కల బెడద ఎక్కువగా ఉందని, నివారణ చర్యలు చేపట్టాలని, పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కౌన్సిలర్ తెలియజేసిన సమస్యలకు పరిష్కరిస్తామని కమిషనర్



సిహెచ్ వెంకటేశ్వర్లు తెలియజేసారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడూరి శివరామకృష్ణ, టిడిపి ఫ్లోర్ లీడర్ సూరపనేని చిన్ని, పిల్లలమర్రి మురళీకృష్ణ, కంఠమణి రమేష్, రుత్తల భాస్కర్ రావు, బత్తి నాగరాజు తదితర కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవతా సేవ స్వచ్ఛంద సంస్థ సేవా కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి డాబా పైనుంచి పడిపోయి రెండు కాళ్లూ విరిగి, వెన్నుపూస దెబ్బతిని ఇటీవల ఆపరేషన్ జరిగి మెడిసిన్, వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న పెద్దేవం గ్రామవాసి జవ్వాది గంగాభవానీకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున 6 వేల రూపాయలు, వాసిబోయిన చంద్రయ్య మాస్టర్ వెయ్యి రూపాయలు, తోట రామకృష్ణ వెయ్యి రూపాయలు, చెరుకు ఆంజనేయులు 500 రూపాయలు, గెడ్డం సాయిబాబా 500 రూపాయలు కలిపి మొత్తంగా 9 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడమైనది సంస్థ అధ్యక్షుడు వెలుగుబంటి శ్రీనివాస్ తెలిపారు. కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటిబొట్టునైనా తుడవాలన్నదే మానవత ధ్యేయమని అన్నారు. సంస్థ అధిక మొత్తం విద్య, వైద్య సేవల కోసం ఖర్చు పడుతుందని తెలిపారు.తోట రామకృష్ణ మాట్లాడుతూ.... సంస్థ ఫౌండర్ రామచంద్రారెడ్డి ఆశయాల మేరకు మానవులకు సేవ చేయడమే సంస్థ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలుగుబంటి శ్రీనివాస్, వాసిబోయిన చంద్రయ్య, సనపల రాజశేఖర్, అప్పన వీరహనుమంతురావు, తోట రామకృష్ణా, గెడ్డం సాయిబాబా, చెరుకు ఆంజనేయులు తదిరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలు అరికట్టేందుకు అందరి కృషి అవసరం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి సమాజం లో బాల్య వివాహాలు జరుగుతున్నప్పటికి అధికారులు గా అడ్డుకోలేక పోయిన పరిస్థితులు వున్నాయని, దీన్ని పూర్తిగా అరికట్టాలంటే కేవలం తల్లి వల్లే సాధ్యం అవుతుందని పలువురు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. ఐ.సి.డి.ఎస్ అద్వర్యం లో బాల్య వివాహ ముక్త భారత్ అనే కార్యక్రమాన్ని తాళ్లపూడి మండల పరిషత్ కార్యలయం లో తాళ్లపూడి సెక్టార్ కి సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా తహశీల్ధార్ లక్ష్మీ లావణ్య, ఎం.ఈ.ఓ బాలామణి, సీడీపీవో పిఓ కె నాగలక్ష్మి, ఎంపీడీఓ వేణు గోపాలరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొని అవగాహన కల్పించారు. పిల్లల భవిష్యత్ బాగుండాలంటే పిల్లల పట్ల తల్లి శ్రద్ధ వ్యవహరించాలని, అప్పుడే చదువు కానీ వివాహం కానీ ఇతర సమస్యలు అన్నింటిని అధిగమించటానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. బాల్య వివాహాలు సమాచారం తెలిస్తే ఎవరిని ఉపేక్షించకుండా చట్ట రీత్యా చర్యలు కై భాద్యత తీసుకోవాలని హెచ్చరించారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖ చేపట్టాలని హెచ్చరించారు. కార్యక్రమం లో ఐ.సి.డి.ఎస్ సూపరువైజర్ భాగ్య కుమారి టీచర్లు పాల్గొన్నారు.




# కూటమి ప్రభుత్వం అధికారం కొరకు మొక్కు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం(చిన్న తిరుపతి) నుండి సింహాచలం నరసింహస్వామి వారి దేవస్థానం వరకు కుటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాదయాత్ర చేస్తానని మొక్కుకున్న లక్ష్మీరమణి ఎక్స్ జెడ్పిటిసి టిడిపి వారి కుమారుడు సంజీవ్ చౌదరి పాదయాత్రను ఈనెల 20వ తారీఖున ప్రారంభించారు. గురువారం కొవ్వూరు మండలం ఐపంగిడి గ్రామం చేరుకున్నారు కొవ్వూరు మండల తెలుగు యువత ఆధ్వర్యంలో కాపవరం గ్రామం తెలుగుదేశం పార్టీ కొవ్వూరు మండలం వైస్ ప్రెసిడెంట్ ఏరు బండి వీర వెంకట్రావు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ దొమ్మేరు గ్రామం ఎలమర్తి రాంబాబు మరియు గారపాటి శ్రీదేవి వారికి సంఘీభావంగా ఐ పంగిడి గ్రామం నుండి దొమ్మేరు వరకు పాదయాత్ర చేశారు . లక్ష్మీ రమణీని పాదయాత్ర గురించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు గారపటి శ్రీదేవి వారి గృహం నందు గురువారం రాత్రికి బస చేయడం జరుగుతుంది. అని తెలిపారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మరియు ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ యూనిట్ ఇంచార్జ్ పాలడుగుల శ్రీనివాస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చౌటుపల్లి వీర్రాజు కొనకళ్ళ రాజేష్ చాగల్లు గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆళ్ల వీర వెంకట సత్యనారాయణ లక్ష్మీ తులసి సిరి.



# ఎల్లమ్మ సినిమా చేయడం లేదు

సౌత్ ఇండియన్ స్టార్ నటి కీర్తి సురేష్ చాలాకాలం తర్వాత మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆమె చివరిగా నటించిన పెద్ద తెలుగు సినిమా మెగాస్టార్ చిరంజీవితో చేసిన 'భోళా శంకర్'. ఆ తర్వాత 2025లో సుహాస్‌తో చేసిన ఉప్పు కప్పురంబు విడుదలైనప్పటికీ, ఆ చిత్రం వచ్చిన సంగతే చాలా మందికి తెలియకుండా పోయింది. అవకాశాలు తగ్గాయా? లేక ఆమెకే ఆసక్తి తగ్గిందా? అనేది స్పష్టంగా తెలియకపోయినా, కీర్తి సురేష్ కొంతకాలంగా తెలుగు సినిమాల్లో కనిపించలేదు. దాదాపు విరామం తర్వాత కీర్తి సురేష్ నటిస్తున్న తాజా చిత్రం 'రివాల్వర్ రీటా'. దర్శకుడు చంద్రు రూపొందించిన ఈ లేడీ ఓరియెంటెడ్ మూవీ తెలుగులో కూడా విడుదల కానుంది. డైరెక్ట్ తెలుగు సినిమాతో కాకుండా, డబ్బింగ్ వెర్షన్‌తో తెలుగువారిని ఆకట్టుకోవడానికి కీర్తి సిద్ధమవుతోంది. తాజాగా రివాల్వర్ రీటా ప్రమోషన్ కోసం తెలుగులో ప్రెస్ మీట్ నిర్వహించారు మేకర్స్. ఈ సందర్భంలో సినిమా వివరాలతో పాటు రాబోయే ప్రాజెక్టుల గురించి కూడా కీర్తి సురేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఒక రిపోర్టర్ చాలా కాలంగా ప్రచారంలో ఉన్న 'ఎల్లమ్మ' సినిమా గురించి ప్రశ్నించాడు. 'ఎల్లమ్మ సినిమాలో హీరోయిన్‌గా మీరు నటిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయం నిజమేనా? అని అడిగాడు. దీనికి కీర్తి స్పష్టంగా స్పందిస్తూ లేదు... నేను 'ఎల్లమ్మ' సినిమా చేయడం లేదని స్పష్టం చేసింది. 'ఎల్లమ్మ' చిత్రానికి కేవలం హీరోయిన్ ఎంపికలోనే కాదు, హీరో విషయంలో కూడా ఇప్పటివరకు స్పష్టత రాలేదు. నాని, శర్వానంద్, నితిన్, బెల్లంకొండ శ్రీనివాస్ వంటి పలువురు నటుల పేర్లు వినిపించగా, తాజాగా సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ పేరు కూడా చర్చలోకి వచ్చింది. అయినప్పటికీ, ఈ ప్రాజెక్ట్‌లో నిజంగా ఎవరు హీరోగా నటిస్తారు, ఎవరు హీరోయిన్‌గా ఉంటారు అన్నది ఇంకా తెలియరాలేదు. హీరోయిన్‌గా కీర్తి సురేష్ లేదన్న సంగతి మాత్రం స్పష్టమైంది. ఇక ఈ సినిమా ఎప్పుడు మొదలవుతుంది? నటీనటుల అధికారిక జాబితా ఎప్పుడెప్పుడు బయటకు వస్తుంది? అనేదానిపై మేకర్స్ నుంచి ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.





# విజయ్ దేవరకొండ సినిమాపై ఆసక్తి పెరుగుతోంది

విజయ్ దేవరకొండ, రాహుల్ సాంకృత్యాన్ కాంబోలో వస్తున్న 'వీడీ 14' సినిమాపై ఆసక్తి పెరుగుతోంది. బ్రిటీష్ ఇండియా నేపథ్యంలో, 19వ శతాబ్దపు యదార్థ సంఘటనల ఆధారంగా ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాని తెరకెక్కిస్తున్నారు. ఇందులో రష్మిక మందన హీరోయిన్ గా నటిస్తున్నట్లు సమాచారం. హాలీవుడ్ స్టార్ ఆర్నాల్డ్ వోస్లూ కీలక పాత్ర పోషిస్తున్నట్లు చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ విషయాన్ని ధృవీకరించే ఓ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ, డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ కాంబోలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి 'వీడీ 14' అనే వర్కింగ్ టైటిల్ తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో తీస్తున్నారు. ఇందులో స్టార్ కాస్టింగ్, టెక్నీషియన్స్ భాగం అవుతున్నారు. రెండున్నరేళ్లపాటు ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ మీద వర్క్ చేసిన రాహుల్.. సైలెంట్ గా షూటింగ్ కానిచ్చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ఓ కీలక సమాచారం బయటకు వచ్చింది. 'వీడీ 14' అనేది బ్రిటీష్ ఇండియా నేపథ్యంలో రూపొందే పీరియాడిక్ యాక్షన్ డ్రామా అని తెలుస్తోంది. 19వ శతాబ్దంలో 1854 నుంచి 1878 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్నారు. ఇందులో విజయ్ దేవర కొండ క్యారెక్టరైజేషన్, ఆయన గెటప్ చాలా కొత్తగా ఉంటాయని టాక్. ఇక ఈ సిని మాలో 'మమ్మీ' విలన్ ఆర్నాల్డ్ వోస్లూ నటి స్తున్నట్లు చాలా రోజులుగా వార్తలు వస్తు న్నాయి. కనీ మేకర్స్ అధికారికంగా ప్రక టించలేదు. అయితే ఇప్పుడు ఈ విష యాన్ని ధృవీకరించే ఓ ఫోటో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. విజయ్ దేవరకొండ సినిమాలో సౌత్ ఆఫ్రికన్ స్టార్ ఆర్నాల్డ్ వోస్లూ ఓ కీలక పాత్రలో నటిస్తు న్నారని తెలుస్తోంది. ఆయన ఇప్పటికే 'వీడీ 14' షూటింగ్ లో జాయిన్ అయినట్లు తెలుస్తోంది.




# ' ఛాంపియన్ ' భారీ అంచనాలు

హీరో శ్రీకాంత్ కుమారుడు రోషన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఛాంపియన్' నుంచి ఫస్ట్ సింగిల్ 'గిరా గిరా' విడుదలైంది. మిక్కీ జే మేయర్ స్వరాలు, రామ్ మిరియాల గానం, కాసర్ల శ్యామ్ సాహిత్యం ఈ గ్రామీణ సాంగ్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిత్రంలో రోషన్ ఫుట్‌బాల్ ప్లేయర్‌గా కనిపిస్తుండగా, హీరోయిన్ అనస్వర రాజన్ 'తాళ్లపూడి చంద్రకళ'గా పరిచయమవుతోంది. గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న విడుదల కానుంది. సీనియర్ నటుడు శ్రీకాంత్ తనయుడిగా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చి హీరోగా నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు మేక రోషన్ . 'పెళ్లిసందడి'తో మంచి గుర్తింపు తెచ్చుకున్న అతడు నటనలో మెరుగులు దిద్దుకుంటూ క్రమంగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇప్పుడు ఆయన కెరీర్‌లో కీలక అడుగుగా భావిస్తున్న పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా ' ఛాంపియన్ ' భారీ అంచనాల నడుమ తెరకెక్కుతోంది. ఈ సినిమాలో ఫుట్‌బాల్ ప్లేయర్‌గా రోషన్ నటించడం ఆసక్తిగా మారింది. ప్రదీప్ అద్వైత్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'ఛాంపియన్' చిత్రాన్ని స్వప్న సినిమాస్, జీ స్టూడియోస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా ఈ సినిమాను విడుదల చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ప్రేక్షకుల్లో మంచి క్యూరియాసిటీని రేపింది. పీరియాడిక్ వాతావరణం, గ్రామీణ నేపథ్యం, స్పోర్ట్స్ ఎమోషన్స్ అన్నీ కలిసి ఈ సినిమా యూత్ మరియు ఫ్యామిలీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకునేలా కనిపిస్తోంది. తాజాగా మూవీ టీమ్ ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసింది. 'గిర గిర గిరగింగిరా గిరే' అనే ఈ గ్రామీణ మట్టివాసనతో నిండిన పాట మట్టిలో పెరిగిన మనుషుల నైజం, వారి రోజువారీ జీవితాలను సహజంగా చూపిస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు మిక్కీ జే మేయర్ ఈ సాంగ్‌కు స్వరాలు సమకూర్చగా, రామ్ మిరియాల తనదైన భిన్నమైన ఫోక్ స్టైల్‌తో పాటకు ప్రాణం పోశాడు. కాసర్ల శ్యామ్ రాసిన సాహిత్యం గ్రామీణ వాతావరణాన్ని అచ్చుగుద్దినట్టు ప్రతిబింబించింది.



# ట్రోలర్స్‌కు ఇచ్చిపడేసింది

సెలబ్రెటీల లైఫ్ లో సోషల్ మీడియా పెద్ద పాత్ర పోషిస్తుంది. సినిమా సెలబ్రెటీలకు సోషల్ మీడియాలో ఎంత క్రేజ్ ఉంటుందో.. దాని వల్ల నష్టం కూడా అంతే ఉంటుంది. సోషల్ మీడియా ద్వారా చాలా మంది సెలబ్రెటీలు, ముఖ్యంగా హీరోయిన్స్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అంతే కాదు హీరోయిన్స్ చాలా మంది లేనిపోని వివాదాల్లో ఇరుక్కుంటూ ఉంటారు. దాంతో సోషల్ మీడియాలో నెటిజన్స్ ఓ రేంజ్‌లో ట్రోల్స్ చేస్తూ ఉంటారు. వివాదాస్పద కామెంట్స్ చేసో లేక, వింత డ్రస్సుల వల్లో ఎదో ఒకరకంగా ట్రోల్స్ కు గురవుతూ ఉంటారు. కొంతమంది హీరోయిన్స్ తమ డ్రస్సింగ్ కారణంగా ట్రోల్స్ బారిన పడుతూ ఉంటారు. మరికొంతమంది సర్జరీల విషయంలో ట్రోల్ చేస్తుంటారు తాజాగా ఓ హీరోయిన్ ను సోషల్ మీడియాలో దారుణంగా ట్రోల్ చేశారు. సర్జరీల విషయంలో హీరోయిన్ పై ట్రోల్స్.. దానికి ఆ స్టార్ హీరోయిన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. అందాల భామ శ్రుతీహాసన్ ఆచితూచి సినిమాలు చేస్తుంది. రీసెంట్ డేస్ లో వరుసగా పాన్ ఇండియా సినిమాల్లో నటిస్తూ హిట్స్ అందుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. కెరీర్ బిగినింగ్‌లో సక్సెస్ కోసం ఎంతగానో ఎదురుచూసిన శ్రుతిహాసన్ ఆ తర్వాత వరుసగా విజయాలను అందుకుంది. తక్కువ సమయంలోనే ఈ బ్యూటీ స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్‌కు అందుకుంటూ దూసుకుపోతుంది. తెలుగు తమిళ్ సినిమాల్లో హీరోయిన్‌గా రాణిస్తుంది శ్రుతిహాసన్.శ్రుతిహాసన్ అందం పై ట్రోల్స్ వినిపిస్తూ ఉంటాయి. ఆమె అందం కోసం సర్జరీ చేయించుకుందని.. అందుకే ఆమె ఇంత అందంగా ఉందని పలువురు ఆమె పై ట్రోల్స్ చేస్తున్నారు. తాజాగా ఆ ట్రోల్స్ పై స్పందించింది శ్రుతి.. రైనో ప్లాస్టి అనే సర్జరీ గురించి, అలాగే లిప్ ఫిల్లర్స్ గురించి మాట్లాడింది. ఇది నా శరీరం, నా ఇష్టం అలానే నాకు నచ్చిన నిర్ణయం నేను తీసుకుంటాను అని చెప్పుకొచ్చింది శృతిహాసన్.అలాగే రైనో ప్లాస్టి అనేది ముక్కుకు చేసే సర్జరీ.. అంది అందం కోసమే కాదు అంతకు ముందు నా ముక్కుకు గాయం అయ్యింది అనికోసమే సర్జరీ చేయించుకున్నా అని తెలిపింది శ్రుతి.



# వివాదాలు ఎదురవుతాయని ఏ రోజూ ఊహించలేదు

## కుటుంబ వివాదంపై స్పందించిన మంచు లక్ష్మి

తన కుటుంబంలో ఇలాంటి వివాదాలు ఎదురవుతాయని ఏ రోజూ ఊహించలేదని నటి మంచు లక్ష్మి స్పష్టం చేశారు. సినిమా ప్రచారాల కోసం ఇచ్చే ఇంటర్వ్యూలకు తప్ప, ప్రత్యేకంగా వ్యక్తిగత చర్చల కోసం మాట్లాడటానికి పెద్దగా ఆసక్తి చూపబోనని తెలిపారు. ఇటీవల ఒక పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆమె, తల్లి–సోదరి–కుమార్తెగా తన పాత్రల గురించి మాట్లాడుతూ, తల్లిగా మాత్రం తనను తాను 10కి 10 మార్కులు వేసుకుంటానని చెప్పింది. మంచు కుటుంబంలో జరిగిన విభేదాలపై కూడా ఆమె స్పందించారు. 'దేవుడు ప్రత్యక్షమై ఒక వరం కోరుకోమంటే... మా కుటుంబం మళ్లీ మునుపటిలాగే ఒక్కటిగా మారాలని మాత్రమే అడుగుతానని అన్నారు. ప్రతి కుటుంబంలోనూ గొడవలు ఉండటం సహజమే అయినా, ఎంత విభేదాలు వచ్చినా చివరకు అందరూ కలిసే ఉండాలనే భావన మనసులో నిలిచి ఉండాలని ఆమె పేర్కొన్నారు. భారతీయ కుటుంబాల్లో మాత్రం కొన్ని సందర్భాల్లో కలహాలు జీవితాంతం విరిగిపోనివ్వాలని భావించే ధోరణి కనిపిస్తుందని, అది సరికాదని వ్యాఖ్యానించారు. 'చివరికి మనకుండేది రక్తసంబంధీకులే. కుటుంబాన్ని కలిసి ఉంచేందుకు అవసరమైన పోరాటం చేయాలిబీ దూరం పెంచుకోవడం మాత్రం ఎప్పుడూ సరైంది కాదని తెలిపారు. 'నేను ముంబయిలో ఉన్నాను. ఇక్కడి పరిస్థితులు తెలిసినా బాధపడలేదని కొందరు వార్తల్లో రాశారు. కానీ నేను పొందిన బాధను నాకు మాత్రమే తెలుసనని మంచు లక్ష్మి చెప్పారు. వివాదాలపై తాను మాట్లాడకపోవడంతో, కొందరు తమకు నచ్చినట్లుగా ఊహాగానాలు సృష్టించారని చెప్పారు. అది నా వ్యక్తిగత విషయం. ఇలాంటి సమస్యలు వస్తాయని నేను ఊహించలేదు. వాటిని చూసి షాక్ అయ్యాను. నా కుటుంబం గురించి నేను అనుకున్నది, ఆ పరిస్థితుల్లో నాకు కలిగిన బాధ బయటివాళ్లకు చెప్పాల్సిన అవసరం లేదని భావించానని ఆమె వ్యాఖ్యానించారు.